


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


**రూ.2,200 కోట్ల నష్టం.. భారత్, పాక్ మ్యాచ్ రద్దు భారం**



11లో....


సంపుటి : 14 | సంచిక : 35 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 03-02-2026 | పేజీలు :12 | వెల :03/-


## నువ్వు హార్వర్డ్ వెళ్లినా.. అంతరిక్షం వెళ్లినా నీ చెత్త బుద్ధి మారదు

# సీఎం రేవంత్ కామెంట్స్‌పై హరీష్ రావు

**పల్లెవెలుగు ఫిబ్రవరి 2**



హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ముగియకముందే, రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారు. కేసీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం పెట్టుకున్న రేవంత్ రెడ్డి తన అజీర్తిని, అక్కసును మరోసారి బయటపెట్టారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో జరిగిన రావి నారాయణ రెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై హిత బోధ చేసిన కొద్ది నిమిషాలు కూడా గడవకముందే, అదే వేదికపై రేవంత్ రెడ్డి తన అసలు స్వభావాన్ని, తన మాటల ద్వారానే బయటపెట్టుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్ రావు ధ్వజమెత్తారు. హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ముగియకముందే, రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారు. కేసీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం పెట్టుకున్న రేవంత్ రెడ్డి తన అజీర్తిని, అక్కసును మరోసారి బయటపెట్టారని మండిపడ్డారు. హేట్ స్పీచ్ అంటే ఏమిటో చెప్పడానికి పుస్తకాలు అవసరం లేదు.. రేవంత్ రెడ్డి ప్రసంగాలు చాలు. అమెరికా వెళ్లి హార్వర్డ్ లో నాలుగు రోజులు చదువుకున్నా.. రేవంత్ రెడ్డి తన వెనకటి గుణం మాత్రం మార్చుకోలేదు. కనీస సంస్కారం రాలేదు. చిల్లర మాటల్లో, వెకిలి చేతల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు హరీష్ రావు. ద్వేష రాజకీయాలకు, నరం లేని నాలుకతో విషం చిమ్మే కుసంస్కారానికి నిలువెత్తు నిదర్శనం రేవంత్ రెడ్డి.దేశానికి గాంధీ జాతిపిత అయినట్లే, తెలంగాణను సాధించిన కేసీఆర్ జాతి పితనే. రేవంత్ రెడ్డినాలుగు కోట్ల ప్రజలు ఏకమై స్వరాష్ట్రం కోసం కొట్లాడుతుంటే ఆంధ్రా పాలకుల బూట్లు తుడుస్తున్న నీకు కేసీఆర్ గురించి, తెలంగాణ ఉద్యమం గురించి ఎలా తెలుస్తుందన్నారు.

## రెండు అవినీతి కేసుల్లో షేక్ –హసీనాకు పదేళ్ల జైలు

**ఢాకా: పల్లెవెలుగు ఫిబ్రవరి 2**



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కు రెండు వేర్వేరు అవినీతి కేసుల్లో స్థానిక కోర్టు సోమవారంనాడు పదేళ్ల జైలుశిక్ష విధించింది. ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టులకు భూముల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయన్న కేసుల్లో ఢాకా ప్రత్యేక న్యాయవాదుల కోర్టు–4 న్యాయమూర్తి రాబిల్ ఆలమ్ ఈ తీర్పు వెలువరించారు. హసీనాకు ఒక్కో కేసులో ఐదేళ్ల చొప్పున మొత్తంగా పదేళ్ల జైలుశిక్షను ఖరారు చేశారు. హసీనాతో పాటు ఆమె మేనల్లుడు రాద్వాన్ ముజిబ్ సిద్దిక్, మేనకోడళ్లు తులిప్ రిజ్వానా సిద్దిక్, అజ్మీనా సిద్దిక్‌లకు కూడా కోర్టు జైలుశిక్ష విధించింది. తులిప్ సిద్దిక్‌కు నాలుగేళ్లు, రాద్వాన్, అజ్మీనాలకు ఏడేళ్ల చొప్పున జైలుశిక్ష ఖరారు చేసింది. ఈ కేసులో కోర్టుకు లొంగిపోయిన మహ్మద్ ఖుర్షీద్ ఆలంకు ఒక్కో కేసులో ఏడాది చొప్పున రెండేళ్ల జైలు విధించింది. జైలు శిక్ష పడిన వారిందరీ లక్ష రూపాయల చొప్పున జరిమానాను కూడా కోర్టు విధించింది. జరిమానా కట్టకుంటే మరో ఆరు నెలలు జైలు జీవితం గడపాల్సి ఉంటుంది. షేక్ హసీనాతో సహా ఇతరులపై అవినీతి నిరోధక కమిషన్ ఈ కేసులను నమోదు చేసింది.

## టీ20 ప్రపంచ కప్

**–2026: టీమిండియా వార్మప్ మ్యాచుల షెడ్యూల్ ఇదే**



**పల్లెవెలుగు**

టీ20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానుంది. అంతకంటే ముందే 16 వార్మప్ మ్యాచులు ఉంటాయని ఐసీసీ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దానికి సంబంధించిన షెడ్యూల్‌ను వెల్లడించింది. టీ20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానుంది. అంతకంటే ముందే 16 వార్మప్ మ్యాచులు ఉంటాయని ఐసీసీ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దానికి సంబంధించిన షెడ్యూల్‌ను వెల్లడించింది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా ఫిబ్రవరి 4న సౌతాఫ్రికాతో తలపడనుంది. ఫిబ్రవరి 2(నేడు)న యూఎస్ఏతో ఇండియా ఏ జట్టు ఆడనుంది. ఈ రెండు మ్యాచులు ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం వేదికగా జరగనున్నాయి. ఈ నెల 6న నమీబియా–ఇండియా'ఏ' మధ్య మ్యాచ్ బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరగనుంది. భారత్, సౌతాఫ్రికా మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది.

## నేనే అంతా మాట్లాడితే మీరెందుకు?' పార్టీ నేతలకు పవన్ ప్రశ్న

**మంగళగిరి, ఫిబ్రవరి 2: పల్లెవెలుగు**

జనసేన పార్టీ జనరల్ బాడీ సమావేశం వేదికగా పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీ నేతలపై అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తిరుమల లడ్డూ వ్యవహారం గురించి వైసీపీ చేస్తున్న విమర్శల ధాటిని తిప్పికొట్టడంలో నేతలు విఫలమవుతున్నారని ఆయన అన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో పవన్ కళ్యాణ్.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, పీఏసీ సభ్యుల తీరుపై ఘాటుగా స్పందించారు. 'నేనే అంతా మాట్లాడితే మీరెందుకు?' మౌనం వీడండి: 'తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఇంత జరుగుతున్నా ఒక్కరూ ఎందుకు మాట్లాడటం లేదు? అన్నింటికీ నేనే సమాధానం చెప్పాలా? అలాంటప్పుడు మీరు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా ఎందుకు ఉన్నట్టు?' అని పవన్ ప్రశ్నించారు. వైసీపీ ట్రాప్‌లో పడొద్దు: వైసీపీ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగుతారని, అప్రమత్తంగా ఉండి వారి కుతంత్రాలను తిప్పికొట్టాలని సూచించారు. వ్యక్తిగత ప్రవర్తన: నేతల వ్యక్తిగత వ్యవహారాల వల్ల పార్టీకి నష్టం కలగకూడదని, సిద్ధాంత పరంగా, సబ్జెక్ట్ పరంగా మాత్రమే మాట్లాడాలని స్పష్టం చేశారు.




## పదవులన్నీ మీరే తీసుకుంటే జాతిపిత ఎలా అవుతారు: సీఎం రేవంత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 02:**



సర్వం త్యాగం చేసిన వారు జాతిపితలు, ఉద్యమ నేతలు అవుతారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత పదవులన్నీకేసీఆర్ కుటుంబానికే వచ్చాయని విమర్శించారు. స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఎంపీ రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పని చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి రావి నారాయణరెడ్డి జాతీయ పురస్కారాన్ని సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి రావి నారాయణరెడ్డి పురస్కారం ఇవ్వడం సముచితమన్నారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాడారని గుర్తు చేశారు. పేదలకు 500 ఎకరాలు పంచి అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.

## రికార్డుస్థాయిలో బెల్లం లావాదేవీలు

**అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 2**

అనకాపల్లి ఎన్టీఆర్ మార్కెట్‌యార్డులో ప్రస్తుత సీజన్‌లో సోమవారం రికార్డు స్థాయిలో బెల్లం లావాదేవీలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి రైతులు 13,005 బెల్లం దిమ్మలను యార్డుకు తీసుకువచ్చి విక్రయించారు. జనవరి ఐదో తేదీన అత్యధికంగా 11,799 దిమ్మలు రాగా, సోమవారం మరో 1,206 బెల్లం దిమ్మలు వేల బెల్లం దిమ్మలు యార్డుకు వచ్చేవి. అయితే బెల్లం ధరలు ఆశించినస్థాయిలో లేకపోవడంతో పలువురు రైతులు చెరకు సాగును విరమించుకున్నారు. ఈ ప్రభావం బెల్లం తయారీపై పడింది. సాధారణ రోజుల్లో మార్కెట్ యార్డుకు ఐదారు వేలకు మించి బెల్లం దిమ్మలు రావడంలేదు. కాగా సోమవారం ఒకటో రకం బెల్లం వంద కిలోలు రూ.4,170, రెండో రకం రూ.4,020లు, మూడో రకం రూ.3,540 ధరలు పలికాయి.కాగా సోమవారం ఒకటో రకం బెల్లం వంద కిలోలు రూ.4,170, రెండో రకం రూ.4,020లు, మూడో రకం రూ.3,540 ధరలు పలికాయి. సుమారు నెల రోజుల క్రితం ధరలతో పోల్చితే.. ఒకటో రకానికి రూ.50 తగ్గగా, రెండో రకం రూ.370 , మూడో రకం రూ.230 పెరిగాయి.



## ఎయిర్ ఇండియా బోయింగ్ విమానం నిలిపివేత

- ఇంధన నియంత్రణ స్విచ్‌లో తలెత్తిన సమస్య
- గత సంవత్సరం అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం
- డ్రీమ్‌లైనర్ల ఇంధన నియంత్రణ స్విచ్‌లపై ఆందోళన

**పల్లెవెలుగు**



**న్యూఢిల్లీ:** ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానంలో ఇంజిన్ ఇంధన నియంత్రణ స్విచ్‌తో సమస్యను ఒక పైలట్ గుర్తించిన తర్వాత, ఆ విమానాన్ని నిలిపివేసినట్లు ఎయిర్ ఇండియా సోమవారం ప్రకటించింది. గత సంవత్సరం అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై జరుగుతున్న దర్యాప్తులో డ్రీమ్‌లైనర్ల ఇంధన నియంత్రణ స్విచ్‌లపై ఆందోళన వ్యక్తం అవుతున్నాయి. ఆ ప్రమాదంలో 260 మంది మరణించిన సంగతి తెలిసిందే. బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో రెండు ఇంజిన్‌లకు ఒక్కొక్కటి చొప్పున రెండు ఇంధన నియంత్రణ స్విచ్‌లు ఉంటాయి. అహ్మదాబాద్ ప్రమాదంపై ప్రాథమిక దర్యాప్తులో, టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే రెండు స్విచ్‌లు ఒక సెకను వ్యవధిలో 'రన్' స్థానం నుండి 'కట్‌ఆఫ్' స్థానానికి మారినట్లు వెల్లడైంది.

## ఒరాకిల్‌లో 30 వేల మంది ఉద్యోగులను తొలగించే ఛాన్స్?

**పల్లెవెలుగు ఫిబ్రవరి 2**

ఒరాకిల్ సంస్థ త్వరలో30 వేల మంది వరకూ ఉద్యోగులను తొలగించే యోచనలో ఉందన్న వార్త కలకలం రేపుతోంది. ఈ ఉదంతంపై సంస్థ మాత్రం ఇంకా స్పందించలేదు. ప్రముఖ టెక్ దిగ్గజం ఒరాకిల్ 30 వేల మంది వరకూ ఉద్యోగులను తొలగించే యోచనలో ఉందన్న వార్త అంతర్జాతీయ మీడియాలో సంచలనంగా మారింది. ఏఐపై భారీగా పెట్టుబడులకు సంస్థ సిద్ధమైన నేపథ్యంలో ఈ పరిణామం కలకలానికి దారితీసింది. అయితే, ఈ వార్తలపై ఒరాకిల్ ఇంతవరకూ స్పందించలేదు.ఈ నేపథ్యంలో నిధుల సమీకరణకు ఒరాకిల్ రంగంలోకి దిగిందని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించాక సంస్థకు దాదాపు 8–10 బిలియన్ డాలర్ల మేర నిధులు అందుబాటులోకి వస్తాయని సమాచారం. ఈ నిధులను ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు కేటాయించే యోచనలో సంస్థ ఉందట.

## రాష్ట్రానికి రూ.10,134 కోట్లు

◆ **త్వరలోనే రైల్వే జోన్ భవనం పనులు ప్రారంభం**

రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.10,134 కోట్లు రైల్వే కేటాయింపులు చేసినట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. సోమవారం నాడిక్కడ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు సంబంధించిన భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని అన్నారు. పల్లెవెలుగు

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No 37ACDFM5466G1Z1
మంగళవారం 03-02-2026

# అక్రమ అరెస్టులతో ఉద్యమాల ఆపలేరు

**ఉద్యమకారులపై పోలీసులు దురుసు ప్రవర్తన.**

**ఆదోని జిల్లా సాధనకై ప్రాణ త్యాగానికైనా సిద్ధం.**

**దివ్యాంగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్.**

**ఆదోని (పల్లె వెలుగు):**





ఆదోని జిల్లా సాధించే వరకు ఉద్యమం ఆగదు 2 టౌను సిఐ తో దివ్యాంగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్ వాకివాదం ఆదోని జిల్లా ప్రజల ఆకాంక్ష జిల్లా కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం తెలియజేసిన కమతం వెంకటేష్ బంద్ సంపూర్ణం డిపో ముందు నిరసన చేసిన జేఏసీ నాయకులు పశ్చిమ ప్రాంత ఐదు ఇంగ్లీష్ వర్గాలను కలిసి ఆదోని జిల్లాగా చేయాలని ఉద్యమం రోజుకు త్రివత బలోపేతం చేస్తామని ఆదోని జిల్లా జేఏసీ పిలుపుతో శనివారం బంద్ విజయవంతం అయింది ఉదయం 4:30 నిమిషములకు జేఏసీ నాయకులకు బిజెపి జనసేన వైఎస్ఆర్ పార్టీ సిపిఐ (ఎం ఎల్) వామపక్ష విద్యార్థి నాయకులు ఆర్టీసీ డిపో వద్దకు చేరుకుని బస్సులను బయటకు రాకుండా అడ్డుకున్నారు అక్కడే బైటాయించారు స్వచ్ఛందంగా ప్రజలు దుకాణాలు ప్రైవేట్ పాఠశాలలు కార్యాలయాలు బ్యాంకులు బంగారు దుకాణాలు మూతపడ్డాయి.

## వైసీపీ నేతలపై అసత్య ప్రచారం: పోలీసులకు కాటసాని రామభూపాల్ రెడ్డి ఫిర్యాదు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలను లక్ష్యంగా చేసుకుని తెలుగుదేశం పార్టీ శ్రేణులు చేస్తున్న దుష్ప్రచారాన్ని అడ్డుకోవాలని వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన కల్లూరు అర్బన్ పరిధిలోని నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ (ఫోర్త్ టౌన్) లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులోని ముఖ్యాంశాలు: విచారణకు విరుద్ధంగా ప్రచారం: కల్తీ నెయ్యి అంశంపై సిట్ (సిట్) విచారణ కొనసాగుతుండగా, చార్జ్ షీట్ కు ఏమాత్రం సంబంధం లేకుండా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫోటోలతో తప్పుడు పోస్టర్లు సృష్టించారని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విఘాతం: అపవాదులతో కూడిన పోస్టర్లను బహిరంగంగా ప్రదర్శిస్తూ ప్రజల్లో వైషమ్యాలు పెంచుతున్నారని, దీనివల్ల శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్: ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను వెంటనే గుర్తించి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. రాజకీయ కక్ష సాధింపులు తగవు: అనంతరం కాటసాని మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ లబ్ధి కోసం పవిత్రమైన అంశాలను వాడుకుంటూ వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సరికాదని హితవు పలికారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, కానీ ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ తో పేదల కళ్ళల్లో ఆనందం మాజి యం.యల్.ఎ కోట్ల సుజాతమ్మ

**గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 2**



గూడూరు పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కురువ సుంకన్న బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకొని ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్లజయసుర్య ప్రకాశ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కురువ సుంకన్న కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 84596 రూపాయలను మంజూరు చేయించారు ఈరోజు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ చేతుల మీదుగా కురువ సుంకన్నకు చెక్కును అందజేశారు కోట్ల కుటుంబానికి కురువ సుంకన్న ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కర్నూల్ పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ ఏసీ నెంబర్ చెట్టు కింద సురేష్ చెట్టు కింద నారాయణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా సాధన కై 78 వ రోజు రిలే నిరాహార దీక్ష

**ఆదోని (పల్లె వెలుగు):**






ఈరోజు ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతులో భాగంగా దీక్ష లో కూర్చున్న బీసీ నాయకులు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు ఈరోజు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా ప్రకటన కోసం ఏర్పాటు చేసినటువంటి రిలే నిరాహార దీక్ష శిబిరం నందు 78వ రోజు సంపూర్ణ మద్దతులో భాగంగా బీసీ ఫెడరేషన్ నాయకులు రిలే నిరాహార దీక్షలో కూర్చోవడం అయినది. ఇందులో భాగంగా బీసీ నాయకులు మాట్లాడుతూ ఆదోని రెవెన్యూ డివిజన్ పశ్చిమ ప్రాంతము ఆదోని ఆలూరు మంత్రాలయం పత్తికొండ ఎమ్మిగనూరు ఈ ఐదు నియోజకవర్గాలు పూర్తిగా వెనుకబడిన ప్రాంతాలు కావున ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వము గౌరవనీయులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలన సౌలభ్యం కోసము 26 జిల్లాలను 32 జిల్లాలుగా ఏర్పాటు చేస్తామని నోటిఫికేషన్ ఇవ్వడం అయినది. అందులో భాగంగా ఆదోని జిల్లా ఒకటి, కానీ ప్రభుత్వము ఆదోని జిల్లాలో ప్రకటించలేదు, కేవలం రెండు జిల్లాల మాత్రమే ప్రకటించింది, కావున ఈ వెనకబడిన పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే, అభివృద్ధి కావాలంటే, ఆదోని జిల్లా కేంద్రంగా జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాము. కానీ ప్రభుత్వం ఇంతవరకు మొండి వైఖరి గానే ఉంది. మాకు ఎలాంటి పరిష్కారం కూడా చెప్పలేదు, ఈరోజుకు 78వ రోజు నడుస్తున్న కూడా ఇక్కడ ఉన్నటువంటి నాయకులు నీ రుకు నిమ్మ ఎత్తినట్లు భావించడము శోచనీయము రెండుసార్లు విజయవాడకు పోయి మంత్రులను కలిసిన, ఈ ఐదు తాలూకాలో ఎమ్మెల్యేలను కలిసిన, మంత్రి టీజీ భరత్ కూడా, మరియు ఎంపీ అయినటువంటి బస్సు నాగరాజు అందరిని కలిసిన కూడా మాకు ఎటువంటి ప్రకటన ఇవ్వలేదు, కాబట్టి కూటమి ప్రభుత్వము మాకు న్యాయం చేయాలి. లేకపోతే రేపు స్థానిక ఎలక్షన్లలో మీకు ప్రజలే బుద్ధి చెప్తారని కూటం నాయకులకు అందరికీ తెలియజేయడమైనది కావున మీరు వెంటనే మాకు ఆదోని జిల్లాను ప్రకటించాల్సి ఉంది. లేనిచో జిల్లా ప్రకటించేంతవరకు మా ఉద్యమాలు ఆగవు అనే బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడడం జరిగింది. దీక్షలో కూర్చున్నటువంటి నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు, మరియు ఆదోని తాలూకా అధ్యక్షులు మరియాని చెన్న బసప్ప, ఆదోని డివిజన్ ఉపాధ్యక్షులు దేవిశెట్టి ప్రకాష్, కత్తి హనుమంతరావు, డివిజన్ ఆర్గనైజ్ సెక్రెటరీ రిటైర్డ్ ఎమ్మార్వో పి షేక్ షావలి, తాలూకా గౌరవ సలహాదారులు ఎం.వీరభద్ర, లీగల్ అడ్వైజర్ జి నల్లారెడ్డి, పట్టణ గౌరవ సలహాదారులు విశ్రాంత బ్యాంకు ఉద్యోగి సరోదే హరీష్, పట్టణ జాయింట్ సెక్రెటరీ ఆర్.రామకృష్ణ, కత్తి ప్రసాద్, గాజుల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి దివ్యాంగ క్రీడా పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా క్రీడాకారులు

**-నెల్లూరులో రాష్ట్ర స్థాయి పారా స్పోర్ట్స్ లో విజేతలుగా నిలిచిన**

**-శ్రీనివాసులు,గౌతమ్,ఇమ్రాన్.**

**-సత్కరించిన నంద్యాల లయన్స్ క్లబ్,నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నెల్లూరులో ఏ.సీ. సుబ్బారెడ్డి స్టేడియంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పారా స్పోర్ట్స్ ( దివ్యాంగ క్రీడలు) అథ్లెటిక్ పోటీలలో నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున పాల్గొన్న చిందుకూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు డిస్కస్ త్రో, జావలిన్ రెండింటిలో బంగారు పతకం సాధించగా, రుద్రవరం కు చెందిన గౌతమ్ షాట్ పుట్ లో స్వర్ణ పతకం,జావలిన్ లో రజత పతకం అందుకోగా,ఆత్మకూరు కు చెందిన ఇమ్రాన్ లాంగ్ జంప్ లో కాంస్య పతకం సాధించాడు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్, నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం తరపున ముగ్గురు దివ్యాంగ క్రీడాకారులను శాలువా, జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల జిల్లా దివ్యాంగ క్రీడాకారులు రాష్ట్రస్థాయి దివ్యాంగ అథ్లెటిక్స్ పోటీలలో విజేతలుగా నిలిచి ఫిబ్రవరి నెలలో భువనేశ్వర్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొనడానికి ఎంపిక కావడం ప్రశంసనీయమన్నారు. వీరు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడానికి నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున ఆర్థిక సహకారం అందించడం జరిగిందని దానిని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభతో విజేతలుగా నిలవడం హర్షనీయమని అన్నారు. జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి కూడా సహకారం అందజేస్తామని ప్రకటించారు. జాతీయ స్థాయి పోటీలలో కూడా విజయం సాధించి రాష్ట్రానికి, నంద్యాల జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.దివ్యాంగులు



క్రీడలలో పాల్గొనాలని ఆసక్తి ఉన్నవారు ముందుకు వస్తే వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేసి ప్రోత్సహిస్తామని అన్నారు.విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ తమకు అందిస్తున్న ప్రోత్సాహానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పి.వి.రమణయ్య, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నిజాముద్దీన్,కోశాధికారి అమిదేల జనార్ధన్, సభ్యులు మేడా చంద్రశేఖర్, రామయ్య, కార్యాలయ కార్యదర్శి ఆలా మధు పాల్గొన్నారు.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాలలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం నాడు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని, నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి అభిరుచి మధు శాలువా పూలదండ వేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాకు సంబంధించిన పలు కీలక రాజకీయ అంశాలు మరియు తాజా పరిణామాలపై వారు చర్చించుకున్నారు. మిత్రపక్షాల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి కూడా ఈ సమావేశంలో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం-నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 29 అర్జీలు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**





సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజీఆర్‌యస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 29 అర్జీలు రాగా, వాటిని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, టిడ్కో అధికారి పెంచలయ్య, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కూలీలతో కిసాన్ మోర్చా నేతల భేటీ

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి నంద్యాల జిల్లా పర్యటనను మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహానికి మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం ద్వారా ప్రారంభించారు. అనంతరం ఏకశిలా అభయాంజనేయ స్వామిని దర్శించుకుని జిల్లా ప్రజల సంక్షేమం, రైతాంగ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తదుపరి బనకచర్ల ప్రాజెక్టును సందర్శించిన ఆయన, సాగునీటి పరిస్థితిని పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. సాగునీటి కొరత, పంటల నష్టం, పెట్టుబడి భారంపై రైతులు వ్యక్తం చేసిన సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి కిసాన్ మోర్చా నిరంతరం పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో సమావేశం



నిర్వహించి, పనిదినాల కొరత, వేతనాల ఆలస్యం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. కూలీల హక్కుల పరిరక్షణకు బీజేపీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు కీలకంగా పాల్గొని, రైతులు, కూలీల సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పూర్తి సహకారం అందించారు.



జిల్లా అభివృద్ధి, రైతాంగ సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ పని చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి గారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్జీదారుల సంతృప్తియే పరమావధిగా సమస్యలు పరిష్కరించాలి:

## -జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రభుత్వానికి వచ్చే ప్రతి అర్జీ వెనుక ఒక సామాన్యుడి ఆశ ఉంటుందని, అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌తో కలిసి ఆమె ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు: నాణ్యమైన పరిష్కారం: పిజిఆర్ఎస్ అర్జీలను కేవలం ఫైళ్లుగా చూడకుండా, నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలని, అది కూడా నిర్ణీత గడువులోపు పూర్తి కావాలని స్పష్టం చేశారు. ఎస్ఎల్ఏ దాటకూడదు: ఏ ఒక్క అర్జీ కూడా నిర్ణీత కాలపరిమితి దాటి పెండింగ్‌లో ఉండకూడదని, అధికారులు ఎప్పటికప్పుడు 'ఎట్ టు వ్యూ' లేకుండా పర్యవేక్షించాలని సూచించారు. స్పష్టమైన సమాచారం: అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్



(ముగింపు సమాచారం) అత్యంత స్పష్టంగా ఉండాలని, వారి సమస్య ఎందుకు పరిష్కారం కాలేదో లేదా ఎప్పుడు అవుతుందో అర్థమయ్యేలా చెప్పాలని ఆదేశించారు. సమస్యలు మళ్లీ 'రీ ఓపెన్' అయ్యే అవకాశం ఇవ్వకూడదన్నారు. రెవెన్యూ క్లినిక్‌లపై దృష్టి: రెవెన్యూ క్లినిక్ ద్వారా వచ్చే భూసంబంధిత సమస్యలను సకాలంలో పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నేటి గణాంకాలు: ఈ రోజు



నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుండి ప్రజలు వచ్చి తమ గోడును వెళ్లబోసుకున్నారు. మొత్తం 238 అర్జీలు అందగా, వాటిలో అత్యధికంగా 136 అర్జీలు రెవెన్యూ క్లినిక్‌కు సంబంధించినవే కావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కుక్కల వ్యాప్తితో చర్మ వ్యాధులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 2 :**

గ్రామాలలో కుక్కలు వ్యాప్తి చెందడం వల్ల చర్మవ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడే ప్రమాదం ఉందని వెలుగోడు సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది. సోమవారం వెలుగోడు లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ మేరకు వారు ఫిర్యాదు చేశారు. వీధి కుక్కల చర్మంపై ఉన్న వెంట్రుకలు పూర్తిగా ఊడిపోవడం వల్ల అవి వ్యాప్తి చెంది గజ్జి, ఫంగల్ ఇన్ఫెక్షన్స్ వంటి సంక్రమణాత్మక చర్మ వ్యాధులు తీవ్రంగా వ్యాపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ వ్యాధిగ్రస్త కుక్కలు ప్రజా ప్రదేశాల్లో సంచరిస్తూ ప్రజలకు భయాందోళన కలిగించడమే కాకుండా మానవులకు కూడా వ్యాధులు సోకే అవకాశం ఉండటంతో ప్రజారోగ్య భద్రతకు తీవ్రమైన ముప్పు ఏర్పడుతుందని అన్నారు. ప్రివెన్షన్ ఆఫ్ క్రూరెల్టీ టు అనిమల్స్ యాక్ట్ 1960 యొక్క నిబంధనల ప్రకారం జంతువులకు సరైన సంరక్షణ వైద్య చికిత్స అందించడం స్థానిక సంస్థల చట్టబద్ధమైన బాధ్యతగా నిర్దేశించబడిందని అన్నారు ఎనిమల్ బర్త్ కంట్రోల్ డాగ్స్ రూల్స్ 2001



ప్రకారం వీధి కుక్కల ఆరోగ్యం నియంత్రణ మరియు ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టవలసిన బాధ్యత గ్రామపంచాయతీ మరియు సంబంధిత అధికారులపై ఉన్నదని పేర్కొన్నారు. అదనంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరుడికి కల్పించబడిన జీవన హక్కులో భాగంగా ప్రజారోగ్య పరిరక్షణ కూడా అంతర్భాగమై ఉంటుందని అన్నారు. ఈ క్రమంలో వీధి కుక్కల వల్ల ప్రజలకు ఆరోగ్యపరమైన ప్రమాదం ఏర్పడినప్పుడు సంబంధిత స్థానిక సంస్థలు తక్షణ నివారణ చర్యలు తీసుకోవాల్సిన చట్టపరమైన బాధ్యత కలిగి ఉన్నాయని గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. చట్టాలపై మరియు నిబంధనలను అమలు చేస్తూ కింది చర్యలు తక్షణమే చేపట్టవలసిందిగా మనవి చేస్తున్నామని ఫిర్యాదులు పేర్కొన్నారు. వీధి కుక్కలకు వైద్య నిపుణుల ద్వారా సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. చర్మ వ్యాధిగ్రస్త కుక్కలకు తగిన చికిత్స మరియు అవసరమైన వ్యాక్సినేషన్ అందించాలని పేర్కొన్నారు. తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న కుక్కలను తాత్కాలికంగా వేరు చేసి చికిత్స చేయాలని అన్నారు గ్రామంలో పారిశుద్ధము వ్యర్థాల నిర్వహణ చర్యలను మరింత పటిష్టం చేయాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ అంశాలను సానుకూలంగా పరిశీలించి చట్టబద్ధమైన బాధ్యత నిర్వర్తిస్తూ ప్రజారోగ్యం మరియు జంతు సంక్షేమాన్ని పరిరక్షించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి గౌస్, కార్యదర్శి తౌషిఫ్, కమిటీ సభ్యులు ఇంతియాజ్ లు పేర్కొన్నారు.

# వేలంపాటల ద్వారా రూ.13.91 లక్షల ఆదాయం

**గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 2**

మండల పరిధిలోని కె నాగలాపురం శ్రీ సుంకుల పరమేశ్వరి దేవి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన టెంకాయలు పూలు నిమ్మకాయల వేలం పాటల ద్వారా రూ. 13.91 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి రాధాకృష్ణ పేర్కొన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు గ్రామ పెద్దలు ప్రజలు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మొదటగా టెంకాయ వేలంపాటను నిర్వహించగా నలుగురు పాట దారులు ఒక్కొక్కరు రూ.20,000 డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. అందులో తెలుగు జయన్న అనే వ్యక్తి టెంకాయల వేలం పాటలో ఎక్కువ మొత్తం రూ.10.30 లక్షలకు వేలంపాడి





దక్కించుకున్నారు. అనంతరం పూలు నిమ్మకాయల వేలం పాటలో ఏడుగురు వ్యక్తులు ఒక్కొక్కరు పదివేల చొప్పున డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనగా అంగడి గోపాల్ రెడ్డి అత్యధికంగా మూడు లక్షల 61 వేలకు దక్కించుకున్నారన్నారు. ఒక సంవత్సరం పాటు గుడి ఆవరణలో టెంకాయలు , పూలు నిమ్మకాయలు అమ్ముకొనుటకు గాను చేపట్టిన వేలంపాటలు దేవాలయానికి దాదాపుగా రూ. 13.91 లక్షల వరకు ఆదాయం వచ్చినట్లు రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నయోమి గ్రామ పెద్దలు సురేష్ గోపాల్ రెడ్డి డీలర్ మద్దిలేటి ఆలయ సిబ్బంది కేశవ్ ప్రజలు పాల్గొన్నారు.

# నంద్యాల అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పునరంకితం కావాలి: రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే పార్టీకి అసలైన బలం మరియు ప్రాణవాయువు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం నాడు నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటే ఉండి నడిపించిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ సముచిత స్థానం ఉంటుందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

# ప్రశ్నించే వారిపై దాడుల.? సిపిఐ




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాషా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలి సిపిఐ.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్యగారు ముఖ్యమంత్రి హోంమంత్రి డీజిపి లకు ఫిర్యాదు. నంద్యాల జిల్లా డోన్ మండల సిపిఐ కార్యదర్శి బి నారాయణ తిమ్మాపురం గ్రామ శాఖ కార్యదర్శి సురేష్ లపై డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాషా ఎస్సై. సురేంద్ర కానిస్టేబుల్ నాగరాజు. సీతారామయ్యలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నంద్యాల జిల్లా సమితి పిలుపుమేరకు పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాస్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూముని శ్రీనివాసులు అధ్యక్ష వహించగా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి మురళీధర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న, ఏఐటియుసి పట్టణ ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు, సిపిఐ నాయకులు మాబాషా, నాయకులు అనంతయ్య పాల్గొన్నారు.

# మన్యంపై మంచు దుప్పటి

**పల్లె వెలుగు**

మన్యంలో సోమవారం ఉదయం పొగమంచు దట్టంగా కమ్మేసింది. పాడేరులో తెల్లవారుజాము నుంచి ఉదయం 10 గంటల వరకు ఎదుట వ్యక్తులు కనిపించని విధంగా మంచు దట్టంగా కురిసింది.



## బడ్జెట్‌లో ఉద్యోగుల బకాయిలకు స్పష్టత ఇవ్వాలి

**మంత్రి ఫరూక్‌ను కలిసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం.**





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వేల కోట్ల రూపాయల బకాయిలు, వేతన సవరణ, నాలుగు విడతల డి.ఏలు, సరెండర్ లీవులు తదితర ఆర్థిక ప్రయోజనాలపై 202627 రాష్ట్ర బడ్జెట్‌లో స్పష్టమైన కేటాయింపులు చూపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంత్రి యన్.యం.డి. ఫరూక్‌ను సంఘ ప్రతినిధులు సోమవారం కలిశారు. ఇప్పటికే మంజూరైన బకాయిల చెల్లింపులపై ప్రభుత్వం స్పష్టమైన విధాన ప్రకటన చేయాలని, లేదా ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాన్ని బడ్జెట్ ద్వారా వెల్లడించాలని కోరారు. అలాగే సిట్టింగ్ లేదా విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో పీఆర్‌సీ కమిషన్ ఏర్పాటు, మధ్యంతర భృతి మంజూరు, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరణ అంశాలపై ఎన్నికల హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి, అవసరమైతే శాసనసభలో ప్రస్తావిస్తామని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర, జిల్లా, మహిళా విభాగం, పెన్షనర్ల విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలను మోసం చేస్తున్న కమ్యూనిస్టు పార్టీలు










**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 2:**

ఉపాధి కూలీలను మోసం చేస్తూ కమ్యూనిస్టు పార్టీలు మభ్య పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ బిజెపి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి పేర్కొన్నారు సోమవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో ఉపాధి కూలీలతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా మోర్చా అధ్యక్షుడు బిజ్జం వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మోర్చా అధ్యక్షుడు కుమారస్వామి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వీజీ రాంజీ గా మార్చడం జరిగిందని పేర్కొన్నారు. దీనిని సాకుగా తీసుకొని వామపక్షాలు,కాంగ్రెస్ పార్టీ, ఉపాధి పథకం తీసి వేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు ప్రజలు ఉపాధి కూలీల నుండి వంద రూపాయలు వసూలు చేస్తున్న వామపక్ష కమ్యూనిస్టు భావాలున్న పార్టీలు ఉపాధి కూలీలను మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పేరును మార్పు చేసిందని వంద రోజుల పని దినాలను 125 రోజులకు పెంచిన సంగతి వామపక్ష పార్టీ నాయకులకు తెలియడం లేదా అంటూ ప్రశ్నించారు. రైతులకు ఉపాధి కూలీలకు వి జి రాంజీ పథకాన్ని అనుసంధానం చేశారని గుర్తు చేశారు. గత కాలంలో నెలల తరబడి శ్రామికుల సొమ్ము ఖాతాలలో జమ అయ్యేది కాదని ప్రస్తుతం 15 రోజుల లోపల భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కూలీల డబ్బులు జమ చేస్తూ ఉందని గుర్తు చేశారు. వామపక్ష పార్టీలు నాయకుల అసత్య ప్రచారాలను అందరూ గమనించాలని పేర్కొన్నారు. స్వర్గీయ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకొని కేంద్రంలో మోడీ దేశాన్ని సంక్షేమ పాలన వైపు పరుగులు తీస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వలసలను నివారించేందుకుగాను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి మోడీ నాయకత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు కూడా మాట్లాడారు. సమావేశంలో బిజెపి నాయకులు నాగేశ్వర్ రెడ్డి సాయి దత్తు నాగరాజు చరణ్ తిమ్మారెడ్డి శరత్ తో పాటు ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

## రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 272 అర్జీలు స్వీకరణ

**-జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.**





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

భూసమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వాటి ద్వారా 272 అర్జీలు స్వీకరించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 272 అర్జీలు స్వీకరించగా, అందులో రెవెన్యూ, గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి-6, అడంగల్ సవరణలకు సంబంధించినవి-72, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి-35, అసైన్డ్ భూములు, భూఆక్రమణలకు సంబంధించినవి-47, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్‌కు సంబంధించినవి-28, సర్వే, రీ-సర్వేకు సంబంధించినవి-64, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి-20 దరఖాస్తులు వచ్చాయన్నారు. స్వీకరించిన అన్ని సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పరిష్కరిస్తామని డిఆర్ఓ తెలిపారు.

## రోడ్డు పనులను పరిశీలించిన పంచాయతీరాజ్ అధికారులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 2 :**

బండి ఆత్మకూరులో నీ మఠంపేటలో జరుగుతున్న రోడ్డు పనులను పంచాయతీ అధికారులు సోమవారం పరిశీలించారు. ఆంజనేయస్వామి గుడి పరిసరాల ప్రాంతంలో సిమెంట్ రోడ్డు వేసేందుకు గాను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి 5 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. గత నాలుగు రోజులుగా జరుగుతున్న రోడ్డు పనులను పంచాయతీలో డి ఈ అయాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకట్రాముడు డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ అక్బర్ పరిశీలించారు. రెండు రోజుల క్రితం పూర్తయిన డ్రైనేజీ కాలువలను కూడా వారు పరిశీలించారు డ్రైనేజీ కాలువలకు నిత్యం క్యూరింగ్ చేయమని అసిస్టెంట్ వెంకట్రాముడు కాంట్రాక్టర్లకు సూచించారు. ఆంజనేయ స్వామి దేవాలయం నుండి కుందునది వరకు వేసిన డ్రైనేజీ కాలువలను కూడా వారు పరిశీలించారు. సిమెంట్ రోడ్డు వేసే ముందు మొరసు చెల్లించి రోలర్ ద్వారా చదును చేయమని ఏఈ వెంకట రాముడు సూచించారు. చదును చేసిన తర్వాతనే సిమెంటు రోడ్డు వేయమని కూడా సూచించడం జరిగింది. సచివాలయ ఇంజనీర్ చైతన్య పనితీరు పట్ల అసిస్టెంట్ వెంకటరమణ సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రభాస్ కళాశాలలో వెట్ ల్యాండ్స్ దినోత్సవం





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 2:**

ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్, కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డిప్యూటీ డైరెక్టర్ తోపాటు నంద్యాల బండి ఆత్మకూరు రేంజ్ అధికారి నాసిర్ ఝా ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండల పరిధిలోని పార్లపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న ప్రభాత్ కళాశాలలో వెట్ ల్యాండ్ దినోత్సవ కార్యక్రమం పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాఘవ పార్థసారథి, వైస్ ప్రిన్సిపల్ జగదీష్ అధ్యాపకు బృందం విద్యార్థిని విద్యార్థులు బండి ఆత్మకూరువ రేంజ్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఆర్ కుంట ఏబీవో రాజేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు చిత్తడి నేలలు గురించి అవగాహన కల్పించారు.చిత్తడి నేలలు పర్యావరణ పరిరక్షణలో జీవవైవిద్యంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇవి నీటిని శుద్ధి చేయడం వరదలను నివారించడం భూగర్భ జలాలను పెంచడం అరుదైన పక్షి చేపల జాతులకు ఆవాసంగా నిలవడం ద్వారా మానవ మనుగడకు ప్రకృతి సమతుల్యతకు తోడ్పడుతాయని వివరించారు. చిత్తడి నేలలు భూమి యొక్క కిడ్నీలు అని పిలువబడే సహజ సిద్ధమైన వడపోత యంత్రాలని పేర్కొన్నారు. చిత్తడి నేలల ముఖ్యమైన ప్రాముఖ్యతలు. పర్యావరణ పరిరక్షణ. చిత్తడి నేలలు తుఫానులు తాకిడి నుండి తీర ప్రాంతాలను రక్షించే సహజ అడ్డుకట్టలుగా పనిచేస్తాయి. జీవవైవిద్యం వల్ల అరుదైన మొక్కలు చేపలు సరి రూపాలు మరియు పక్షులకు ఆవాసాన్ని కల్పిస్తాయి. నీటి శుద్ధీకరణ వల్ల మలినాలను విషపూరిత పదార్థాలను వడపోసి భూగర్భ జలాలను పునరుద్ధరిస్తాయి. అధిక వర్షపాతం సమయంలో చిత్తడి నేలలు నీటి వినిపించుకొని వరద ఉధృతిని తగ్గిస్తాయి. చేపల వేట వరిసాగు మరియు అనేక రకాల ఉపయోగకరమైన వృక్ష సంపదకు ఇవి నిలయం. కార్బన్డయాక్సైడ్ గ్రహించి నిల్వ ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఆంధ్రప్రదేశ్లో 23,450 కి పైగా చిత్తడి నేలలు ఉండగా వాటిని సంరక్షించడానికి చర్యలు చేపట్టింది.ఫిబ్రవరి 2న ప్రపంచ చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం జరుపుకున్నామని కొన్నారు పేర్కొన్నారు . ఈ సందర్భంగా విద్యార్థులకు అడవి సంరక్షణ వన్యప్రాణుల సంరక్షణ పట్ల తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని భూగర్భ జలాలను తరిగిపోకుండా చూసే చిత్తడి నేలలను అభివృద్ధిపరిచే బాటలో భావితరాలు పయనించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఇది మనందరి బాధ్యత అని కరపత్రాల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**అరకులోయ, ఫిబ్రవరి 2:(పల్లె వెలుగు)**

మండలంలోని బస్కీ పంచాయతీ పరిధిలోని జగిని గ్రామం వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మండలంలోని బస్కీ పంచాయతీ పరిధిలోని జగిని గ్రామం వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. సూసలి గ్రామానికి చెందిన పాంగి నర్సింగ్(27) బైక్‌పై బస్కీ నుంచి గ్రామానికి వెళుతున్నాడు. జగిని గ్రామ సమీపానికి వచ్చే సరికి ఎదురుగా వస్తున్న వ్యాన్ బలంగా బైక్‌ను ఢీకొని వెళ్లిపోయింది.

## బాలికలు అప్రమత్తంగా ఉండాలి-అసాంఘిక శక్తుల నుంచి రక్షణపై అవగాహన కార్యక్రమం

**కాశినాయన ఫిబ్రవరి 2 (పల్లె వెలుగు)**

శ్రీ అవధూత కాశినాయన మండలం నరసాపురం గ్రామంలోని ఏ.పీ మోడల్ స్కూల్‌లో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల విద్యాధికారి మహమ్మద్ షఫీ, ప్రిన్సిపాల్ సౌజన్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సీఐ హేమసుందర్, ఎస్సై యోగేంద్ర మాట్లాడుతూ 9వ, 10వ తరగతి మరియు ఇంటర్ చదువుతున్న బాలికలు అసాంఘిక శక్తుల నుంచి తమను తాము కాపాడుకోవాలని సూచించారు. సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని, చెడు సావాసాలను విడిచి పెట్టి చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రత్యేకంగా సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు ఎదురైతే వెంటనే ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంఆర్‌సీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లా: అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి భూమి పూజ





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్ ప్రాంతంలో కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ముస్లిం మైనార్టీ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ. 50 లక్షలు. కల్లూరు అర్బన్ 27వ వార్డులోని ముస్లిం మైనార్టీ శ్మశాన వాటికకు సంబంధించి కాంపౌండ్ వాల్ నిర్మాణం మరియు ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 50 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్మశాన వాటికలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో సీసీ డ్రైనేజీ పనులు. అనంతరం 21వ వార్డులోని కాలనీ (ఫేస్-2) లో రూ. 50 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. కాలనీ వాసుల చిరకాల వాంఛ అయిన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పాల్గొన్న ముఖ్య నేతలు: ఈ కార్యక్రమాల్లో ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఫిరోజ్, కేతురు మధు, ఖాజా బందే నవాజ్, ఖాజా మియా, మాలిక్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. అలాగే నాయకులు పవన్, పోలి రెడ్డి, 21వ వార్డ్ నాయకులు కట్ట వెంకట రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి, దివాకర్ రెడ్డి, విశ్వనాథ్, వెంకటేశ్వర్లు, భరత్ నాయక్, లక్ష్మణ్, శేఖర్, లక్ష్మణ స్వామి తదితరులతో పాటు మున్సిపల్ అధికారులు, సచివాలయం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను మెరుగైన రీతిలో పరిష్కరించాలి

**-పిజిఆర్ఎస్ కు 114 దరఖాస్తులు.**

**-జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్.**





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంతృప్తి స్థాయిలో వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శేషన్న, జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ....ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా సంతృప్త స్థాయిలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును జవాబుదారీతనంతో, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్జీలు క్లియర్ చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దిష్ట కాల పరిమితిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు. బేతంచర్ల మండలం, బేతంచర్ల గ్రామానికి చెందిన పి.లక్ష్మన్న తన రేషన్ కార్డులో తన భార్య, కుమారుని నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓకు దరఖాస్తు సమర్పించారు. నంద్యాల మండలం, మిట్నాల గ్రామానికి చెందిన ఎస్. నాగమహేశ్వర రెడ్డి లేఔట్ రస్తా కోసం ఇచ్చిన స్థలంలో కొందరు ఇల్లు కట్టుకున్నారని, అందుకు తగిన చర్యలు తీసుకొని రస్తా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓకు అర్జీ సమర్పించారు. డోన్ మండలం, జగదుర్తి గ్రామానికి చెందిన పి. అన్నదాత సుఖీభవ నగదు జమ కాలేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓకు దరఖాస్తు సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో 114 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవెన్యూ అధికారికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# రాజముద్రతో కలిగిన భూ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిని






**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని దుర్వేసి గ్రామంలో రాజముద్రతో కూడిన పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి, నంద్యాల ఆర్డీవో విశ్వనాధ్ ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు పంపిణీ ఆధ్వర్యంలో పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో భూమే ప్రాణంగా బతికే రైతులకు భూ సమస్యలు లేకుండా చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 2026-నూతన సంవత్సరం కానుకగా రైతులకు ప్రభుత్వ రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలు ఇవ్వటం పట్ల రైతుల ముఖంలో ఆనందంవెల్లి విరుస్తోంది. రెవెన్యూ సంబంధిత సమస్యలను తగ్గించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రీసర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ను పంపిణీ చేయడమైంది. గతంలో ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పాసుపుస్తకాలు పంపిణీ చేశారు కానీ మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్రచార ఆర్భాటాల కోసం రైతుల పాసుపుస్తకాల మీద, రైతు పొలాల్లోని సర్వే రాళ్ల మీద తన బొమ్మను వేసుకొని వేలకోట్లను గత వైసీపీ ప్రభుత్వం వృధా చేశారు. ప్రచార ఆర్భాటాలకు దుర్వినియోగం చేసిన ప్రభుత్వ సొమ్మును గ్రామాల అభివృద్ధి కొరకు వాడని అసమర్థ నాయకుడు జగన్ రెడ్డి అని మండిపడ్డారు. కుటుంబ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఇలాంటి చర్యలను పాల్పడుతున్న వైసిపి నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారు. ఈ కార్యక్రమం లో పాణ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ అంగజాల గీత యాదవ్, పెడితిమలా మండల కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు వంగలశ్రీనివాస్ రెడ్డి, సీతారాం రెడ్డి, తాసిల్దార్ వెంకటరమణ, వడ్డు లక్ష్మీదేవి, అంగజాల కృష్ణ యాదవ్, పర్వతమ్మ, జయ ప్రకాష్ రెడ్డి,వలి భాష, జనసేన నాయకులు చంద్రమోహన్,శ్రీనివాసరెడ్డి,పుల్లారెడ్డి, రఫీ,గ్రామ టిడిపి నాయకులు రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తడి నేలల పరిరక్షణపై అవగాహన రేంజ్ ఆఫీసర్ మూర్తి జావలి





**రుద్రవరం పల్లె వెలుగు :**

చిత్తడి నేలల పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్టు రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి తెలిపారు. సోమవారం డిడి పిటి, అనురాగ్ మీనా నంద్యాల వారి ఉత్తర్వుల మేరకు ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరించుకొని లితడి భూములు మరియు సాంప్రదాయ జ్ఞానం: సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకోవడం" అనే ఇతివృత్తంతో అవగాహన కార్యక్రమం జరుపుకున్నారు. సబ్ డి ఎఫ్ శ్రీనివాస్ రెడ్డి జెడ్.పి. హెచ్ స్కూల్ హెడ్ మాస్టర్ వారి సమక్షంలో అహోబిలం జెడ్.పి.హెచ్ స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఇందులో భాగంగా రేంజిఆఫీసర్ ముర్తుజావలి మాట్లాడుతూ విద్యార్థులకి రామ్సర్ కన్వెన్షన్ మరియు చిత్తడి నేలల పరిరక్షణ గురించి వాటి ఆవశ్యకత, ప్రాముఖ్యత మరియు చిత్తడి నేలల ప్రభావం గురించి వివరించడం జరిగింది మరియు అటవీ పర్యావరణ వ్యవస్థలో నీటి సేకరణ నిర్మాణాల గురించి కూడా వివరించడం జరిగింది పర్యావరణ వ్యవస్థలో చిత్తడి నేలలు కిడ్నీ లుగా ను, అటవీ ఆవరణ వ్యవస్థ ఊపిరితిత్తులు గాను వ్యవహరించి జీవకోటికి ఎంతో మేలుకలిగిస్తాయని పేర్కొన్నారు. . తరువాత నూతల సెక్షన్ లోని నూతల నార్త్ బీట్ లోని గండ్లేరు రిజర్వాయర్ లో విద్యార్థులకు విద్యా టూర్ నిర్వహించి నల్లమల ప్రాంతంలోని వృక్షజాలం మరియు జంతుజాలం మరియు అటవీ అగ్నిప్రమాదాల నిర్వహణ, వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల నివారణ కార్యకలాపాల గురించి వివరించారు. ఇందులో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి సెక్షన్ ఆఫీసర్లు మక్తర్ బాషా, రామకృష్ణ, రాణమ్మ, బీట్ ఆఫీసర్లు నాగ హుస్సేన్, సురేంద్ర గౌడ్, నరసింహా రెడ్డి, జేమ్స్ పాల్ మరియు రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశ్నించే వారిపై దాడుల సిపిఐ కొలిమిగుండ్ల మండల సమితి ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమం



**కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్)రిపోర్టర్ మహేష్:-**

డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాషా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలి అని సిపిఐ కొలిమిగుండ్ల మండల సమితి డిమాండ్. వివరాల్లోకి వెళితే నంద్యాల జిల్లా డోన్ మండల సిపిఐ కార్యదర్శి బి నారాయణ తిమ్మాపురం గ్రామ శాఖ కార్యదర్శి సురేష్ లపై డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాషా ఎస్సై. సురేంద్ర కానిస్టేబుల్ నాగరాజు.సీతారామయ్యలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కొలిమిగుండ్ల మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సూర్య నారాయణ స్థానిక కొలిమిగుండ్ల తహసిల్దార్ కి ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తున్న ప్రజా నాయకులపై ఇలాంటి చర్యలు చేయడం హేయమైన చర్య అని తెలిపి కొలిమిగుండ్ల తహసిల్దార్ కి మెమరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బోయ సూర్యనారాయణ, పార్టీ కార్యకర్తలు రమణ, వినయ్ సూర్యుడు మహిళా మండల అధ్యక్షురాలు రాధిక మహిళా మండల కార్యదర్శి అంజలి, దేవి, నరసమ్మ వరలక్ష్మి తదితరులు.

# నూతనంగా సిసికెమెరాలు ఏర్పాటు చేపించిన 38వ వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ బుడగజంగం కాలనీ నందు మరియు ఎస్ పి వై రెడ్డి స్మార్ట్ సిటీ కాలనీ నందు శాంతి భద్రతల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రి ఎన్ఎండి.ఫరూక్ ఆదేశాల మేరకు వారి కుమారులు ఎన్ ఎం డి.ఫిరోజ్, ఎన్ ఎం డి.ఫయాజ్ ఆదేశాల మేరకు తాలూకా సిఐ ఈశ్వరయ్య పర్యవేక్షణలో వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు తన సొంత నిధులతో దాదాపుగా నాలుగు సిసి కెమెరాలు ఏర్పాటు చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ కాలనీ వాసులు మధుసుధన్ రెడ్డి,నారాయణ రెడ్డి, లింగమయ్య తదితరలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యను వెంటనే పరిష్కరించాలి

**-డిఆర్ఓకు వినతిపత్రం అందజేసిన యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో ఆయన యూజేఎఫ్ బృందంతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) నారాయణమ్మకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నీలం సత్యనారాయణ మాట్లాడుతూ కీలక అంశాలను ప్రస్తావించారు: గడువు ముగిసింది: అక్రిడిటేషన్ల కాలపరిమితి జనవరి 31వ తేదీతో ముగిసిందని, దీనివల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రయాణ భారాలు: అక్రిడిటేషన్ కార్డులు చెల్లుబాటు కాకపోవడంతో జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో వార్తల సేకరణ కోసం వెళ్లేటప్పుడు ప్రయాణ ఛార్జీలు సొంతంగా భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి విన్నపం: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పాత కార్డులను రెన్యూవల్ చేయడమో లేదా కొత్త అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడమో చేయాలని, తద్వారా జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూజేఎఫ్ కర్నూలు జిల్లా కమిటీ ప్రతినిధులు రాజశేఖర్, గిలిగిత్త విజయ్ కుమార్, వారణాసి ప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎస్సై అఖిలేష్ కుమార్



**గూడూరుపల్లెవెలుగు ఫిబ్రవరి 2**
గూడూరు మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ను సోమవారం కే నాగలాపురం ఎస్సై అఖిలేష్ కుమార్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు మధ్య వారిదిగా విలేకరులది ముఖ్యపాత్ర అని అన్నారు మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు విలేకరులకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొని రావాలని వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు ఎస్ఎం దౌలత్ ఖాన్ గౌరవ అధ్యక్షుడు శరత్ బాబు కార్యదర్శులు మహబూబ్ బాషా అబ్దుల్ లతీఫ్ సభ్యులు ఇస్మాయిల్ ఎర్రన్న ఈసాక్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తడి నేలలను కాపాడుకుందాం- రేంజ్ ఆఫీసర్ ఉదయదీప్





**రుద్రవరం పల్లె వెలుగు :**
చిత్తడి నేలలను కాపాడుకోవడం ద్వారా వాతావరణ సమతుల్యత ఉంటుందని చలమా రేంజ్ ఆఫీసర్ ఉదయ దీప్ అన్నారు. సోమవారం మండలంలోని ఎల్లా వత్తుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ ఉదయదీప్ మాట్లాడుతూ చిత్తడి నేలలు వాతావరణ సమతుల్యతను కాపాడడంలో , పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర వాటిని మరియు చిత్తడి నేలలు రక్షించుకోవడం గురించి విద్యార్థులకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ బాలకృష్ణ, పెద్దకంబలూరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కిషోర్, బీట్ ఆఫీసర్ రామారావు, గ్రామ సర్పంచ్ చంద్రమోహన్, ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన పాఠశాల పూర్వపు విద్యార్థినికి ఘన సన్మానం

**రుద్రవరం. పల్లె వెలుగు:**
గ్రూప్ 2 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఏ ఎస్ ఓ గా ఉద్యోగం సాధించిన పూర్వపు విద్యార్థి విజయలక్ష్మి కి ఘన సన్మానం జరిగింది. సోమవారం మండలంలోని ఎల్లా వత్తుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హెడ్మాస్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ పూర్వపు విద్యార్థి విజయలక్ష్మి ఎల్లా వత్తుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి గ్రూప్ 2 పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి ఫారెస్ట్ (ఏఎస్ఓ) అసిస్టెంట్ సెక్షన్ అధికారిగా అర్హత సాధించి నందుకు సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక ఉపసంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, రేంజ్ ఆఫీసర్ ఉదయదీప్, సెక్షన్ ఆఫీసర్ కిషోర్, సర్పంచ్ చంద్రమోహన్, బీట్ ఆఫీసర్ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీశైలం శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ స్వయంగా పరిశీలన











**పల్లె వెలుగు శ్రీశైలం..**
మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని, దేశం నలుమూలల నుంచి తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, అధికారులను ఆదేశించారు. సోమవారం శ్రీశైలం క్షేత్రంలో ముఖ్యమైన ప్రాంతాలైన పాతాళగంగ, రోప్‌వే, పార్కింగ్ ప్రదేశాలు, కోనేరు, స్నాన ఘట్టాలు, ఆలయ పరిసర ప్రాంతాలు తదితర ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేలా తీసుకోవాల్సిన చర్యలు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఉత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భక్తుల భద్రతే ప్రథమ లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ప్రతి చిన్న అంశంపై కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ మరియు ఎస్పీ పేర్కొన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించే దిశగా జిల్లా యంత్రాంగం. పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## 7న కలుగొట్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాక






**-పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీకి సర్వం సిద్ధం: కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**
**-ఎమ్మిగనూరు మండలంలో సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన**
**-భద్రతా చర్యలను పర్యవేక్షించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 7వ తేదీన ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో పర్యటించనున్నారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్న నేపథ్యంలో, సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర రెడ్డిలతో కలిసి పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష: ఈ సందర్భంగా కలుగొట్ల గ్రామంలో హెలిప్యాడ్ నిర్మాణం, బహిరంగ సభ కోసం ప్రజా వేదిక, మరియు రైతులతో ముఖాముఖి నిర్వహించే ప్రదేశాలను కలెక్టర్ బృందం నిశితంగా పరిశీలించింది. అనంతరం కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా రైతుల పొలాల పరిశీలనతో పాటు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ ప్రధాన ఘట్టంగా ఉంటుందని తెలిపారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భద్రతపై ప్రత్యేక దృష్టి: ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ మరియు వివిఐపిల భద్రతకు సంబంధించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాల్గొన్న అధికారులు మరియు నాయకులు: ఈ పరిశీలన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, టీడీపీ జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, డీఎంహెచ్ఓ భాస్కర్, ఆర్ అండ్ బి ఎస్.ఈ. మహేశ్వర్ రెడ్డి, డీపీఓ భాస్కర్, జేడీ అగ్రికల్చర్ వరలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూర్తీభవించిన శ్రామిక శక్తి సయ్యదా

**పల్లె వెలుగు**
సయ్యదా ఒక మహిళ, ఒక ముస్లిం మహిళ, ఒక పేద ముస్లిం మహిళ. ఈ దేశంలో అత్యంత వల్నరబుల్ అస్తిత్వ మిశ్రమం ఇది. నేహా తన పుస్తకం ద్వారా సయ్యదా లాంటి లక్షలాది అథో జగత్ మనుషులను పరిచయం చేసారు. హిందువుల పుణ్యక్షేత్రం బెనారస్ పట్టణంలో ముస్లిం యువతిగా సయ్యదా జన్మిస్తుంది. 1992లో బాబ్రీ మసీద్ కూల్చివేత నుండి 2020లో ఈశాన్య ఢిల్లీలో జరిగిన మారణకాండ వరకూ ఆమె పయనాన్ని మనకు చెబుతారు నేహా దీక్షిత్. ఈ 28ఏళ్లలో మారిన భారత ముఖచిత్రాన్ని ఆమె అర్థం చేసుకొన్న తీరూ, పాఠకులకు ప్రెజెంట్ చేసిన పద్ధతీ ఈ పుస్తకానికి పాఠకుల అల్మారాల్లో గర్వంగా నిలబడే స్థానాన్ని ఇచ్చాయి. 19922020 మధ్య కార్యశీలకంగా ఉన్న వాళ్లకు భారతదేశం ఎలా మారుతూ వచ్చిందో తెలుసు. నేహా ప్రస్తావించిన ఘటనలన్నీ అప్పటివే. మనం బలవంతంగా స్మృతిపథంలో మరుగున పరిచిన ఆ స్మృతులను నేహా బయటకు లాగి 'ఇదిగో ఈ కాలంలో, ఇక్కడ, ఇలా సయ్యదా ఉంద'ని చెబుతారు. అక్కడ, అప్పుడు బాధితులుగా, సాక్షులుగా ఉన్నది సయ్యదాలు, జరీనాలు, జాకీయాలు, జహీరాలు, బిల్కిస్ బానోలే. పట్టు, వెండిదారాలతో సొగసైన చీరలు నేసే బెంగాల్ ముస్లింల ఇళ్లు సయ్యదా పుట్టినిల్లు, మెట్టినిల్లు. మగ్గాన్ని కట్నంగా తీసుకొని సగర్వంగా అత్తారింటి అడుగు పెట్టి, బెనారస్ చీరలలో కూడా అరుదైన చీరలు నేసే అక్మల్ ప్రేమను పొందింది. ఆ కాలంలో నేత నైపుణ్యం ముస్లిములే అనేక దశాబ్దాలుగా నేస్తూ వచ్చారు. ఉత్తరప్రదేశ్‌లో బాబ్రీ మసీదు ధ్వంసం కలిగించిన ప్రకంపనాలు బెనారస్‌ను కూడా తాకాయి. జ్ఞానవాపి మసీదు అక్కడ ఉండటం, నేత పని ముస్లింల చేతిలో ఉండటం ఈ రెండు విషయాలు బెనారస్ సరిహద్దుల్లో ఉన్న మదన్ పురా దాడులకు కారణం అయ్యాయి. ప్రతి మత కల్లోలం వెనక ఆర్థిక, రాజకీయ కారణాలు ఉంటాయని ఈ సందర్భంగా పట్టిచూపారు రచయిత్రి. బాబ్రీ మసీదు ధ్వంసంతో పాటు, బెనారస్ ముస్లింల మగ్గాలు కూడా ధ్వంసం అయ్యాక వాళ్ళకు బతకలేని పరిస్థితులు వచ్చాయి. నూతన ఆర్థిక విధానాల తరువాత పవర్ లూమ్స్ ఉనికిలోకి వచ్చాక ఆకలి, దుఃఖం వారికి అనుభవం అయినవే కానీ, బాబ్రీ మసీదు ధ్వంసం తరువాత మొదటిసారిగా ఆ






కుటుంబాలకు భయోత్పాతం అనుభవం అయింది. పొట్ట చేతబట్టుకొని ముగ్గురు పిల్లలతో ఆ కుటుంబం కనబడిన రైలు ఎక్కి ఢిల్లీ చేరుతుంది. ఇక్కడ నుండి కథన వైశాల్యం విస్తృతం అవుతుంది. బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్‌ల నుండి బతకలేకనో, లేక బతకనివ్వకపోవటంతోనో అనేక ముస్లిం కుటుంబాలు వలసలుగా ఢిల్లీ చేరాయి. పట్టు చీరలు అల్లిన కళాకారుడు అక్మల్ రిక్షా కూలి అయ్యాడు. ఇల్లు దాటని సయ్యదా అవిశ్రాంత, అసంఘటిత కార్మికురాలు అయ్యింది. రోజుకు 16 గంటలు, ఒక్కోసారి నాలుగు ఉద్యోగాలు (అంటే పనులు) చేస్తూ కుటుంబాన్ని లాగింది. ఢిల్లీ నగరం పరిశుద్ధం కావాల్సిన ప్రతిసారీ వలస వచ్చిన వాళ్లు నగరం అంచులకు నెట్టబడ్డారు. అలా ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ ఒక సరిహద్దుగా కల్మష యమునా నది ఒడ్డును ఒరుసుకొని ఈశాన్య ఢిల్లీ ఏర్పడింది. కనీస వసతులు లేని, పక్షి గూళ్ల లాంటి అపరిశుభ్ర నివాస గృహాలు అక్కడ మొలిచాయి. అవే సయ్యదా కుటుంబం లాంటి వేలాది కుటుంబాలకు ఆవాసం అయ్యాయి.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499



# మహాశివరాత్రి పర్వదిన వేడుకలను సమన్వయంతో విజయవంతం చేయాలి
















**-భక్తులకు సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించాలి**

**-అధికారులను ఆదేశించిన మంత్రుల బృందం**

**పల్లె వెలుగు శ్రీశైలం..**

శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా, భక్తి పారవశ్యంతో సజావుగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శ్రీశైలంలోని సదాశివయ్య భవన్‌లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత, రోడ్లు & భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎక్స్-ఆఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కలిసి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, శ్రీశైలం, ఆత్మకూరు డీఎఫ్‌వోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదిన వేడుకల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వహణ, దర్శన ఏర్పాట్లు, వసతి, భద్రత, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. గత సంవత్సరం ఎదురైన లోపాలను సవరించడంతో పాటు, సంభవించే సమస్యలను ముందుగానే అంచనా వేసి పరిష్కార మార్గాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎస్‌ఓపీని ఆధారంగా చేసుకొని అన్ని ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌కు శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం అన్ని ఆలయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. భక్తులకు సజావుగా, సంతృప్తికరంగా దైవ దర్శనం కల్పించినప్పుడే ప్రభుత్వ చర్యలు విజయవంతమైనట్లవుతాయని స్పష్టం చేశారు. వీఐపీ, వీవీఐపీ దర్శనాలకు ప్రత్యేక స్లాట్లు కేటాయించి, నిర్ణయించిన సమయంలోనే దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అటవీ సంరక్షణ పరిధిలో ఉన్న ఆలయ ప్రాంతంలో విస్తరణ సాధ్యం కాకపోయినా, భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అడవి మార్గంలో 48 కిలోమీటర్ల నడక దారిలో వచ్చే శివ భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అటవీ శాఖ అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి సమస్యలను అధిగమించాలని మంత్రి ఆదేశించారు. గత ఏడాది తరహాలోనే ఈ సంవత్సరం కూడా భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 14, 15 తేదీలలో రెండు రోజుల పాటు టోల్ గేట్ల వద్ద వాహనాలకు ఉచిత అనుమతి ఇవ్వాలని సూచించారు. రాత్రి వేళల్లో ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించాలని ఆదేశించారు. సాక్షి గణపతి వద్ద రహదారి విస్తరణకు అవసరమైన స్థలాన్ని అటవీ శాఖ అందించినందున, సంబంధిత అధికారులు తక్షణమే రహదారి పనులు చేపట్టాలని సూచించారు. శ్రీశైలానికి వచ్చి వెళ్లే ప్రతి భక్తుడు సంతృప్తికరంగా దర్శనం చేసుకున్నామన్న భావనతో తిరిగి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి భారీగా తరలివచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించే వారికి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించి, తగిన స్థలాలను కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఉత్సవాల సమయంలో సున్నా ఘటనలు (వతీశీ ×అఎఱఎవత్ం) జరిగేలా అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసు అధికారులకు మంత్రి ఆదేశించారు. రోడ్లు & భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆత్మకూరు నుంచి దోర్నాల వరకు ఉన్న ప్రధాన రహదారుల మరమ్మతులు, విస్తరణ, గుంతల పూడిక, రహదారి భద్రతా చర్యలతో కూడిన పనులను ఈ నెల 8వ తేదీలోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో వాహనాల రద్దీ అధికంగా ఉండే నేపథ్యంలో రహదారులు సక్రమంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని సూచించారు. భక్తుల సౌకర్యమే లక్ష్యంగా అధికారులు సమిష్టిగా పనిచేసి, ఏ చిన్న లోపం కూడా తలెత్తకుండా సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా, ఘనంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి శాఖ బాధ్యతతో పని చేయాలని మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి అన్నారు. ఎక్స్-ఆఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ లు మాట్లాడుతూ ఈ సారి గతం కంటే 30 శాతం అధిక మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఫిబ్రవరి 8 నుంచి మార్చి 18 వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఖచ్చితమైన ప్రణాళికలతో విధులు నిర్వహించేలా గత సమావేశంలో అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, శ్రీశైలంలో భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాధికారులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి 20 ఏళ్లు కూలీలకు రోజువారీ వేతనం పెంచాలి కాంగ్రెస్ నేత పగడాల నరసింహ



**బద్వేల్, ఫిబ్రవరి 2 (పల్లె వెలుగు)**

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జీ ఎన్ ఆర్ ఇ జి ఎ) అమలులోకి వచ్చి నేటితో 20 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా బద్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నరసింహ మాట్లాడుతూ, "విబిజీ రామ్ వద్దు ఎం జీ ఎన్ ఆర్ ఇ జి ఏ ముద్దు" అని నినాదం చేశారు. ఉపాధి హామీ కూలీలకు రోజువారీ కూలి పెంచాలని, పాత పద్ధతినే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు 90 శాతం నిధులు అందజేయాలని, ప్రస్తుతం ఉన్న పని దినాలను 120 రోజులకు పెంచి కూలీల వేతనం పెంచాలని కోరారు. అలాగే మహాత్మ గాంధీ పేరును యథాతథంగా కొనసాగించాలని బద్వేల్ పట్టణ కాంగ్రెస్ కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ అధ్యక్షుడు పగడాల నరసింహతో పాటు కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అచ్చుతరాజు, జిల్లా మహిళా నాయకురాలు సుభానబీ, బద్వేల్ మండల అధ్యక్షుడు అంబవారం సుధాకర్ రెడ్డి, గోపవరం మండల అధ్యక్షుడు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'సంక్షేమ సేన' క్యాలెండర్ ఆవిష్కరణ

**-కాపు బలిజ జేఏసీ ఆధ్వర్యంలో కార్యక్రమం.. జనసేన రాము సేవలు అభినందనీయం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



కర్నూలు నగరంలో కాపు బలిజ జేఏసీ ఆధ్వర్యంలో 'కాపు బలిజ తెలగ ఒంటరి సంక్షేమ సేన' నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. సంక్షేమ సేన అధ్యక్షులు జనసేన రాము నేతృత్వంలో గత ఎనిమిదేళ్లుగా నిరంతరాయంగా సాగుతున్న ఈ క్యాలెండర్ ముద్రణ మహోత్సవం, ఈ ఏడాది కూడా సంఘీయులు, నేతల సమక్షంలో దిగ్విజయంగా పూర్తయింది. బహుళ ప్రయోజనకారిగా క్యాలెండర్ రూపకల్పన: కేవలం తేదీలకే పరిమితం కాకుండా, సమాజంలోని అన్ని వర్గాలకు దిశానిర్దేశం చేసేలా ఈ క్యాలెండర్‌ను రూపొందించడం విశేషం. ఇందులో ప్రత్యేకంగా: ఉద్యోగ, యువత విభాగాలకు మార్గదర్శకాలు. మహిళా మరియు రైతు విభాగాలకు అవసరమైన సమాచారం. సమాజ శ్రేయస్సు కోరే సలహాల విభాగం వంటి కీలక అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. సేవా కార్యక్రమాలు గర్వకారణం - జనసేన రాము: ఈ సందర్భంగా జనసేన రాము మాట్లాడుతూ.. కర్నూలు కాపు బలిజ జేఏసీ చేస్తున్న సేవా కార్యక్రమాలు జిల్లాకే ఆదర్శమని కొనియాడారు. "రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు విద్యా సహాయం, ఉద్యోగ-ఉపాధి అవకాశాల కల్పనలో జేఏసీ పాత్ర అమోఘం. గ్రామీణ స్థాయి వరకు ప్రతి సభ్యునికి అండగా నిలవడం గర్వకారణం" అని ఆయన పేర్కొన్నారు. సమాజ ఐక్యత కోసం రాము చేస్తున్న కృషిని జేఏసీ నాయకులు ఈ సందర్భంగా అభినందించారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మురళీమోహన్, మధు కుమార్, ఉలిందకొండ రవి, చంద్రమౌళి, భాస్కర్, కృష్ణ, ఎల్లారెడ్డిలతో పాటు యువజన విభాగం నేతలు పవన్ ప్రసాద్, రవికుమార్, రామాంజి, గాజ మురళి మోహన్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న ఎమ్మిగనూరుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాక







**-ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు**

**-రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహణ**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

**-ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**-జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

**-డాక్టర్ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి**

**-టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 2**

ఫిబ్రవరి 7వ తేదీన ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. సోమవారం కలుగొట్ల గ్రామంలో కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ , జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్గారు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి , ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ , అలాగే సంబంధిత శాఖల అధికారులతో కలిసి సీఎం పర్యటనకు సంబంధించిన హెలిప్యాడ్, ప్రజా వేదిక, రైతులతో ముఖాముఖి కార్యక్రమాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ.ఫిబ్రవరి 7వ తేదీన కలుగొట్ల గ్రామంలో నిర్వహించనున్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా వేదిక కార్యక్రమం, రైతుల పొలాల పరిశీలన, తదితర కార్యక్రమాలు జరగనున్నాయని, కార్యక్రమాలన్నీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ గారు, డిఎంహెచ్వో భాస్కర్, ఆర్ అండ్ బి ఎస్. ఇ. మహేశ్వర్ రెడ్డి, డి పి ఓ భాస్కర్, డిఎస్ఓ రాజా రఘువీర్, ఏ డీ సర్వే మణికన్నన్, జేడీ అగ్రికల్చర్ వరలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నందిపల్లెలో పశుగ్రాసం దగ్ధం

**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం నందిపల్లె గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించింది. సోమవారం సాయంత్రం రైతు చాకలి వెంకటేశ్వర్లు తన పశువుల కోసం నిల్వ చేసుకున్న 150 కట్టల పశుగ్రాసం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. పొగ వాసన వల్ల ఆ మిగిలిన పశుగ్రాసాన్ని పశువులు తినలేవని, కష్టపడి దాచుకున్న గ్రాసం కాలిపోవడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల సహాయంతో మంటలను ఆర్పి వేశారు.



పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
మంగళవారం 03-02-2026

# రైతు గోస వినేందుకే నా జిల్లా పర్యటన: చిగురుపాటి కుమారస్వామి

**-బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులకు కర్నూలులో ఘన స్వాగతం**

**క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకునేందుకు పర్యటన ఖరారు**

**-అండగా నిలుస్తామని భరోసా ఇచ్చిన కిసాన్ మోర్చా బృందం**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి సోమవారం కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేశారు. క్షేత్రస్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అధ్యయనం చేసి, వాటి పరిష్కారం కోసం పోరాడే లక్ష్యంతో ఆయన ఈ పర్యటన చేపట్టారు. జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయనకు కిసాన్ మోర్చా జిల్లా శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. అన్నదాతల సమస్యలపై పోరుబాట: ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీటి కొరత, మద్దతు ధర లేకపోవడం, పంట బీమా అందక జిల్లా రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉందని పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటినీ క్రోడీకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి, రైతులకు న్యాయం జరిగే వరకు కిసాన్ మోర్చా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే పార్టీ ప్రథమ కర్తవ్యమని ఆయన పునరుద్ఘాటించారు. పాల్గొన్న నేతలు: ఈ పర్యటనలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు రవితేజ, జిల్లా కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు వై.వి. సుబ్బారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, అగ్రికల్చరల్ బోర్డు మెంబర్ సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొని జిల్లాలోని వ్యవసాయ పరిస్థితులను రాష్ట్ర అధ్యక్షులకు వివరించారు.

# నన్నూరు టోల్ ప్లాజా సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**-సుమారు నాలుగు రోజుల క్రితమే మృతి చెందినట్లు అనుమానం**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఓర్వకల్లు పోలీసులు**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామం సమీపంలోని టోల్ ప్లాజా వద్ద సోమవారం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నన్నూరు-3 వీఆర్వో వనమోజు విజయ్ శ్రీనివాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఘటన వివరాలు: నన్నూరు టోల్ ప్లాజా సమీపంలోని ఒక ఫ్యామిలీ రెస్టారెంట్ వద్ద, సర్వే నంబర్ 1332 పరిధిలోని ఎన్.హెచ్ 40 రహదారికి (కర్నూలు - నంద్యాల రోడ్డు) సుమారు 30 మీటర్ల దూరంలో ఉన్న ముళ్ల పొదల్లో ఒక వ్యక్తి మృతదేహం బోర్లా పడి ఉంది. మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి పురుగులు పట్టి ఉండటాన్ని గమనించిన వీఆర్వో పోలీసులకు సమాచారం అందించారు. ఆ వ్యక్తి చనిపోయి సుమారు నాలుగు రోజులు కావచ్చని పోలీసులు భావిస్తున్నారు.మృతుని ఆనవాళ్లు: వయస్సు: సుమారు 45 నుండి 50 ఏళ్ల మధ్య ఉండవచ్చు. ఎత్తు: 5.5 అడుగులు. రూపురేఖలు: బట్టతల కలిగి ఉన్నాడు.దుస్తులు: తెల్ల రంగు ఫుల్ షర్ట్, బూడిద రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. దర్యాప్తు ప్రారంభం: మృతుడు అనారోగ్య సమస్యల వల్ల చనిపోయాడా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో విచారించినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. ఓర్వకల్లు ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుని వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని కోరారు.

# నొదిర్‌బెక్‌దే టాటా స్టీల్ మాస్టర్స్

**పల్లె వెలుగు**

ప్రతిష్టాత్మక టాటా స్టీల్ మాస్టర్స్ చెస్ టైటిల్‌ను ఉజ్బెకిస్థాన్ గ్రాండ్ మాస్టర్ నొదిర్‌బెక్ అబ్దుసతారోవ్ గెలుచుకున్నాడు. నెదర్లాండ్స్‌లో జరిగిన ఈ టోర్నీలో సోమవారం ముగిసిన 13వ రౌండ్‌లో అతడు.. తెలంగాణ కుర్రాడు అర్జున్ ఇరిగేసిని నల్లపావులతో ఓడించాడు.




నొదిర్‌బెక్‌దే టాటా స్టీల్ మాస్టర్స్

విజ్క్ ఆన్ జీ : ప్రతిష్టాత్మక టాటా స్టీల్ మాస్టర్స్ చెస్ టైటిల్‌ను ఉజ్బెకిస్థాన్ గ్రాండ్ మాస్టర్ నొదిర్‌బెక్ అబ్దుసతారోవ్ గెలుచుకున్నాడు. నెదర్లాండ్స్‌లో జరిగిన ఈ టోర్నీలో సోమవారం ముగిసిన 13వ రౌండ్‌లో అతడు.. తెలంగాణ కుర్రాడు అర్జున్ ఇరిగేసిని నల్లపావులతో ఓడించాడు.

# నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దంపతులు







**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 2 పల్లె వెలుగు**

అహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారవేట మహోత్సవ సందర్భంగా 33 గ్రామాలు 32 రోజులపాటు తన పెళ్లికి రావాలంటూ పిలిచే కార్యక్రమంలో భాగంగా, సోమవారం నాడు పట్టణంలోని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నివాసం వద్దకు చేరుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారు వేట పల్లకి.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు , టిడిపి యువ నాయకుడు భూమ జగత్ విఖ్యాత్ రెడ్డి, లక్ష్మీ నరసింహస్వామి మొక్కుకున్నారు ఆలయ ప్రధానార్చకులు కిడంబి వేణుగోపాలన్ నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవం ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులచే సమన్వయ సమీక్ష సమావేశం

**-(శ్రీ దుర్గ భోగేశ్వరం ఆలయం)**





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా మండలం గడిగరేవుల గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఆలయ సమీపంలో వలసిన స్వామివారి మహోత్సవ కార్యక్రమాల గురించి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశానికి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితరెడ్డి నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మహాశివరాత్రి సంబంధించిన విద్యుత్,సానిటేషన్, త్రాగునీరు, భక్తులకు పోలీసు వారి సూచనలు సలహాలు,పరిశుభ్రత, వాహనాలపార్కింగ్, సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రతినిత్యము సీసీ కెమెరాలు ఆధ్వర్యంలో పరిరక్షణ అదేవిధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ ద్వారా పరివేక్షణ సేకరిస్తుంటారు. కోనేటి దగ్గర మహిళలకు స్నానం చేసే సమయాలలో మహిళలకు ప్రత్యేక వస్త్రాలు మార్చుకొనుటకు గదులు ఏర్పాటు చేయాలి, అదేవిధంగా వైద్య సేవలు సంబంధించిన, రెడ్ క్రాస్ ఆర్గనైజింగ్ వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం గురించి సేవలను సమర్థవంతంగా భక్తులకు మంచి సేవలు అందించాలని తెలిపారు. అన్నదాన సత్రం గురించి వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను చాలా సంతోషంగా ఉన్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఉచిత మహిళల బస్సు ప్రయాణం కారణంగా పోలీస్ సిబ్బంది ప్రయాణికులకు తగు సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు పరిరక్షించాలి. అదేవిధంగా కొరటమద్ది గ్రామం నుంచి భోగేశ్వర ఆలయం వరకు రెండు కోట్ల2. 67లక్షల రూపాయలతో తారు రోడ్డున నిర్మించుటకు ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి తక్షణమే రోడ్డు నిర్మించుటకు ఎమ్మెల్యే గారు నిధులు కేటాయించారు. ఈ పనులను త్వరలోనే ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కంది శ్రీనివాసులు ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులువంగల శ్రీనివాస రెడ్డి, సీతారాం రెడ్డి,మండల కన్వీనర్ పంట దిలీప్ కుమార్,రెడ్డి సొసైటీ చైర్మన్ దేశం సత్యనారాయణ రెడ్డి,కత్తి శివాడ్డి ఈశ్వర్ రెడ్డి, గిరిబాబు కృష్ణ యాదవ్, ఒడ్డు లక్ష్మీదేవి, రఫిక్,మండల నాయకులు బిజెపి నాయకులు జనసేన నాయకులు పుల్లారెడ్డి, చంద్రమోహన్, నాగేశ్వర్ రెడ్డి, మండల తహసీల్దార్ వెంకటరమణ,ఎంపీడీవో వాసుదేవ గుప్తా, పాణ్యం సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, గడివేముల ఎస్ ఐ (సి.సి) నాగార్జున రెడ్డి, అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు జిల్లా కోసం గుండు గీయించి నిరసన తెలిపిన జేఏసీ నాయకులు

**-ఎమ్మిగనూరు జిల్లా ని అభివృద్ధి ని అడ్డుకుని భవిష్యత్ ను కాలేరాసే ఏ పార్టీ ని అయినా భూస్థాపితం చేస్తాం**

**-సీఎం పర్యటన ను అడ్డుకుంటాం-జేఏసీ**





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 2**

ఎమ్మిగనూరు జిల్లా కేంద్రంగా ప్రకటించాలని 30వ రోజు రిలే నిరాహార దీక్షలు సోమప్ప సర్కిల్ ప్రధాన కూడలిలో జరుగుతున్నవి. గుండు గీయించి ప్రభుత్వానికి వినూత్నంగా నిరసన కార్యక్రమం ఈరోజు జేఏసీ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని ఎమ్మిగనూరు జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఇక్కడున్న సంపద వనరులు మౌలిక పరిస్థితులు పై అధ్యయనం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిర్మితమైన పాత భవనాలను పునర్నిర్మాణం చేపడితే ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గుతుందని వేల ఎకరాల ప్రభుత్వ భూములు మంచినీటి వనరులు ఇక్కడ ఎక్కువగా ఉండటం విద్య వైద్యం వాణిజ్యం వ్యాపారం ఉపాధి మెండుగా ఉండడంతో జిల్లా కేంద్రానికి అన్ని అర్హతలు ఎమ్మిగనూరు నియోజకవర్గానికి ఉన్నాయని ముఖ్యంగా కాలుష్య రహిత ప్రాంతమని శాంతికి నిలయం అని పక్కనే ఉన్న మంత్రాలయం పర్యాటక కేంద్రం గా అభివృద్ధి చెందాలన్నా ఎమ్మిగనూరు జిల్లా కావాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు జిల్లాను వ్యతిరేకించి అభివృద్ధిని అడ్డుకొని మన భవిష్యత్తును కాలరాస్తున్న ఏ రాజకీయ పార్టీనైనా ప్రజలు స్వచ్ఛందంగా బహిష్కరించి భూస్థాపితం చేయాలని జేఏసీ నాయకులు ఎమ్మిగనూరు ప్రజలకు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికి స్పందించకపోతే ప్రజలే ప్రభుత్వానికి గుండు గీసే పరిస్థితి వస్తుందని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఎమ్మిగనూరు లో సీఎం పర్యటన ను అడ్డుకుంటాం అని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రాము చార్లెస్ రంగయ్య చిన్ని ప్రసాద్ బతుకమ్మ గోవిందమ్మ లక్ష్మన్న నాని తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మరింత వేగవంతం చేయాలి

**-కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్**

**-ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు పురోగతిపై సమీక్ష**





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నియోజకవర్గంలో జరుగుతున్న ఎస్ఐఆర్ అమలు పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. వివిధ బూత్‌ల పరిధిల్లో ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ డేటా సేకరణలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులో ఎస్ఐఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఈ ఆర్వో, తహశీల్దార్ రవికుమార్, అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ విష్ణుమూర్తి, డిసిపి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మె





**ఆదోని (పల్లె వెలుగు):**
లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా తెలుగు దేశవ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం కార్మిక సంఘాల పిలుపు12వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు ఆదోని పట్టణంలో రెవెన్యూ భవన్ నందు రౌండ్ టేబుల్ సమావేశం,పీఎస్ గోపాల్ బి.వెంకన్న, జి.ఎంకప్ప అధ్యక్షుడన జరిగింది. రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి అంజిబాబు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కే. అజయ్ బాబు.ఐ ఎన్ టి యు,దేవి శెట్టి ప్రకాష్, రైతు సంఘం జిల్లా అద్యక్షులు కే.వెంకటేశులు,రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, వీరు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన,నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలన్నారు. అంగన్వాడీ ,ఆశా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని. రవాణా రంగం , హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. అసంఘటిత రంగం కార్మికులకు జీవిత భద్రత కల్పించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం రంగ సంస్థల లో ప్రైవేటు పెట్టుబడుల ఉపసంహరణను ఆపాలన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే ఉంచాలని, కనీస వేతనం రూ26,000 ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని దేశవ్యాప్తంగా ఈ డిమాండ్స్ తో పెద్ద ఎత్తున 12వ తేదీ సమ్మె జరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని ఉద్యోగ కార్మిక కలిసి ఐక్యమత్యం విజయవంతం చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ అధ్యక్షుల సంజయ్, డివైఎఫ్ నాయకులు ఉదయ్, సిఐటియు నాయకులు తిప్పన ,లక్ష్మన్న, హనుమంతు, కృష్ణమూర్తి.ఏఐటీయూసీ ఓబి నాగరాజు. బి.రాజు,భీమేష్ గంగన్న,ఐ ఎఫ్ టి యు నాయకుల నరసన్న,

## లడ్డు ప్రసాదం పై విష ప్రచారం చేస్తున్న కూటమినేతలపై చర్యలు తీసుకోవాలి



**వైకాపా ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 2 పల్లె వెలుగు**
ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ఎమ్మెల్యేలు మరియు నేతలు తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని చేస్తున్నటువంటి నీచమైన విష ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జ్షీట్లో స్పష్టంగా తెలిపారని. కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారు. ఈ విష ప్రచారం చేస్తున్నటువంటి కూటమి నేతలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం నాడు ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఆళ్లగడ్డ పట్టణ వైకాపా అధ్యక్షులు గోపవరం నరసింహారెడ్డి , మున్సిపల్ కౌన్సిలర్లు, గోట్లూరు సుధాకర్ రెడ్డి ఆళ్లగడ్డ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పలుచాని మల్లికార్జున రెడ్డి, ఆళ్లగడ్డ సొసైటీ మాజీ చైర్మన్ శంకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ గుర్రప్ప, మున్సిపాలిటీ కో ఆప్షన్ మెంబర్ రమేష్ గౌడ్, మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు రాజారెడ్డి, సింగం నరేంద్ర నాథ్ రెడ్డి, అల్లా బకాష్, బొల్లవరం నరసింహారెడ్డి, గంగుల రామిరెడ్డి, నల్లగట్ల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడానికి అధికారులకు దృష్టికి తీసుకెళ్తా









**-రాష్ట్ర అధ్యక్షులకు బిజెపి నాయకులు గోపి శ్రీనివాస్**

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 2**
కర్నూలు జిల్లా అదోనిలో భీమాస్ రెసిడెన్స్ లో సమావేశం ఏర్పాటుచేసిన బీజేపీ ఒబిసి మోర్చా రాష్ట్ర అద్యక్షులు మరియు జనత వారధి రాష్ట్ర ఇంచార్జి గోపి శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచూ భారతీయ జనతా పార్టి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనత వారధి కార్యక్రమం వలన రాష్ట్రంలో ప్రజలకు ఉన్న సమస్యల పరిష్కారానికి అదికారులకు నివేదికలు అందించి ప్రజల సమస్యల పరిష్కారానికి మండల స్తాయిలో బిజెపి నాయకులు కృషిచేయాలని కోరారు. జిల్లాల వారిగా కలెక్టర్ల దృష్టికి బిజెపి శ్రేణులు ప్రజల సమస్యలను తీసుకెళ్ళి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ఈ కార్యక్రమం ఒక మహత్తర అవకాశమని అన్నారు. అనంతరం జిల్లా నాయకులు గజమాలతో శాలువాలతో శ్రీ గొపి శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు విట్టా రమేశ్ , రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మురళి నాయుడు , జనత వారధి జిల్ల కన్వినర్ ఉసేనప్ప యాదవ్ , ఎమ్మిగనూరు బిజెపి నాయకులు మరియు జనత వారధి జిల్ల కో కన్వినర్ గురురాజ్ దేశాయ్ , అదోని బిజెపి నాయకులు యువరాజ్ , బిజెపి నాయకులు లక్ష్మణ్ , అదోని బిజెపి సీనియర్ నాయకులు శ్రీను విజయ్ కుమార్ , నాగరాజు , యాదవ్ , ఎల్ ఎల్ సి కాలువ చైర్మన్ రామన్న గౌడు, నందవరం మండల నాయకులు శివ, నందవరం మైనారిటి నాయకులు అబ్దుల్, ఆదిఆంధ్ర పాఠశాల చైర్మన్ శివ, బిజెపి సొషల్ మీడియ కన్వినర్ దండు వీరేశ్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రభలవీడులో ధనమ్మ గారి మృతికి నల్లేరు విశ్వనాథ రెడ్డి నివాళులు



**బద్వేల్ ఫిబ్రవరి 2 (పల్లె వెలుగు)**
బద్వేల్ నియోజకవర్గం బి.కోడూరు మండలం ప్రభలవీడు గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ నాగిరెడ్డి జయరామిరెడ్డి గారి వదినగారు శ్రీమతి ధనమ్మ (చెన్నారెడ్డి భార్య) గారు ఈరోజు ఉదయం అనారోగ్య కారణాల వల్ల పరమపదించారు.
ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో బి.కోడూరు మండలానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొని మృతురాలికి నివాళులు అర్పించారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం









**-కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**
**-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 125 ఫిర్యాదులు.**
**-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన-జిల్లా ఎస్పీ.**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్**
కర్నూలు కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 125 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) ఇద్దరు వ్యక్తులు పరిచయమై ఎండోమెంట్ డిపార్ట్మెంట్లో ఉద్యోగశీ ఇప్పిస్తామని చెప్పి రూ. 10 లక్షలు తీసుకొని మోసం చేశారని పత్తికొండ , లక్ష్మీ నగర్ కు చెందిన లోకేష్ బాబు ఫిర్యాదు చేశారు. 2) ఎమ్మిగనూరు టౌన్ లో స్టేట్ బ్యాంక్ ప్రక్కన నాకు ఎస్ బి ఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ ఉంది . సర్వీస్ పాయింట్ కు పగిద్యాల మండల, పాతకోట కు చెందినముల్లా ముస్తాక్ వచ్చి మా అవ్వకు హాస్పిటల్లో సిరియస్ గా ఉందని, అర్జెంటు గా డబ్బులు అవసరం నిమిత్తం రూ. 1 లక్ష 10 వేలు ఫోన్ పే చేయాలని , డబ్బులు వేయించుకుని క్రెడిట్ కార్డు ద్వారా ఇస్తాను అని మభ్యపెట్టి రూ. 50 వేలు మాత్రమే ఇచ్చి మిగతా డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడని డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గోనెగండ్ల మండలం , అల్వాల గ్రామానికి చెందిన చిన్న లక్ష్మన్న ఫిర్యాదు చేశారు 3) నా అల్లుడికి , నా స్నేహితుడు కుమారుడికి ఢిల్లీ, ముంబాయికి చెందిన ప్రవీణ్ బద్రీ నారాయణ కండేలేవాల్, మిథున్ దాస్ లు రైల్వే , ఇన్ కం ట్యాక్స్ , నామినేటేడ్ ఉద్యోగాలు, ప్రాజెక్టులలో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి రూ. 20 లక్షలు తీసుకొని మోసం చేశారని కర్నూలు, బాలాజీ నగర్ కు చెందిన మన్సూర్ అహ్మద్ ఫిర్యాదు చేశారు. 4) నేను అనారోగ్యముతో, వృద్ధాప్యంలో ఉన్నాము. కుమారుడు రవి నన్ను సరిగా చూసుకోకుండా , మానసికంగా , శారీరకంగా వేధిస్తున్నాడని న్యాయం చేయాలని గూడూరు మండలం , చనుగొండ్ల గ్రామానికి చెందిన విజయకుమార్ ఫిర్యాదు చేశారు. 5) నా పై చెడు ప్రయోగాలు చేసి ఆరోగ్యం బాగా లేకుండా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కోడుమూరు మండలం, పాలకుర్తి గ్రామానికి చెందిన మహమ్మద్ షఫీ ఉల్లా ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ సిఐలు శివశంకర్, రమేష్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## వికలాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయండి

**-దివ్యాంగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు హనుమంతు రెడ్డి.**



**ఆదోని (పల్లె వెలుగు):**
వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయలేని కూటమి ప్రభుత్వం వైస్సార్సీపీ ఆదోని నియోజకవర్గ దివ్యంగుల అధ్యక్షులు హనుమంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వికలాంగుల పెన్షన్ కనీసం ఆన్లైన్ కూడా ఓపెన్ పరిస్థితి. ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల అవుతున్న పక్క పెన్షన్ కూడా మంజూరు చేయని పాపాన లేదు. అదే విధంగా గత వైయస్సార్ ప్రభుత్వం లో నెల నెల పెన్షన్లు ఎక్కించేలా నెలకు ఒకసారి మంజూరు అయ్యే పరిస్థితి ఉండేది. కానీ ఈ కూటమి ప్రభుత్వం ఒక్కక్క వికలాంగులకు కొత్త పెన్షన్లు ఇవ్వలేని ప్రభుత్వం ఇశీత దుర్మార్గంగా వికలాంగులపై ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్ర మంచి పద్ధతి కాదు. త్వరలోనే ప్రభుత్వం వెంటనే వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ధర్నాలు రాస్తారోకాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 30 రోజులకు జైలు శిక్ష

**ముద్దాయికి జైలుకు తరలింపు.**



ఆదోని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ముద్దాయి భీం సింగ్ కు 30 రోజుల్లో జైలు శిక్ష విధిస్తూ ఆదోని ఎజే ఎఫ్ సి ఎం కోర్టు జడ్జి తీర్పు చెప్పినట్లు టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఈ మేరకు తీర్పు వెల్లడైందని తెలిపారు. ఆదివారం 2 పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై రామనాథ్ తో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.బొలెరో వాహనం నడుపుతున్న భీమ్ సింగ్ ను బ్రీత్ అనలైజర్ ద్వారా చెక్ చేయగా మద్యం సేవించి వాహనం నడిపినట్లు రుజువు అయిందన్నారు. సోమవారం ఏజేఎఫ్ సీ ఎం కోర్టు లో హాజరపరచగా వారు 30 రోజు జైలు శిక్ష విధించినారని, ముద్దాయిని ఈరోజు ఆదోని సబ్ జైలుకు తరలించడం జరిగిందని వివరించారు.

# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

-సీఐటీయూ పట్టణ సహకార దర్శి జి వేణుగోపాల్,



పల్లెవెలుగు బేతంచెర్ల (ఫిబ్రవరి 2):--
ఈనెల 2వ తేదీ న దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు సహకార దర్శి జి వేణుగోపాల్ ఉపాధ్యక్షులు డి.రామాంజనేయులు మున్సిపల్ కార్మికులను కోరారు. బేతంచర్ల నగర పంచాయతీ మున్సిపల్ కార్మికుల సమావేశం పంచాయతీ కార్యాలయం ఆవరణ నందు నాయకులు బి.రామాంజనేయులు, ఎస్ కాజా భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరించివేసి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కేవలం నాలుగు లేబర్ కోడ్లుగా అమలు చేయడం కార్మిక స్వేచ్ఛను పూర్తిగా పెట్టుబడిదారులకు భూస్వాములకు తాకట్టు పెట్టినట్టే అని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ పార్లమెంట్లో జరిగే సమావేశాలలో ఈ చట్టం అమలు అయితే కార్మికులు కట్టు బానిసలుగా ఉండే పరిస్థితి ఉంటుందని అన్నారు. అంతేకాకుండా కార్మికులు పోరాడి సాగించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలు చేయడం సిగ్గుచేటని వారు విమర్శించారు. ఎన్నికలకు ముందు స్కీం వర్కర్లకు అందరికీ తగు న్యాయం చేస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత నిర్లక్ష్యంగా దారుణమైన జీవాలను అమలు చేయడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. అందుకే కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేకతపై ఈనెల 12వ తేదీన జరుగుతున్న కార్మికుల జాతీయ సమ్మెను జయప్రదం చేయుటకు సమైక్యంగా కదలి రావాలని వారు కోరారు. అనంతరం నగర పంచాయతీ మేనేజర్ సువర్ణ లక్ష్మికి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామకృష్ణ,డి రాజు, నాగ ముని, శేఖర్,వెంకటలక్ష్మి, మహేశ్వరి, మద్దమ్మ, మరియమ్మ, సులోచన, శివమ్మ, కమలమ్మ , చెన్నమ్మ, ఇందిరమ్మ, లక్ష్మీదేవి, వెంకటేశ్వర్లు మాస్, నాగరాజు, విష్ణు ,రమణ సువర్ణమ్మ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిని దెబ్బతీసే కొత్త చట్టాన్ని వ్యతిరేకించండి

గ్రామీణ ఉపాధి హామీ (పాత చట్టాన్ని) చట్టాన్ని పునరుద్ధరించండి

-సిపిఎం డిమాండ్

కోసిగి, ఫిబ్రవరి 2 (పల్లె వెలుగు):



ఉపాధిని దెబ్బతీసే కొత్త చట్టం వికసిద్భారత్ జి రామ్ జి పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (పాత చట్టం) పునరుద్ధరించాలని సిపిఎం కోసిగి మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది సోమవారం కామన్ దొడ్డి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను సిపిఎం మండల నాయకులు రాముడు వీరేశులు పరిశీలించారు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు పేద రైతులకు ఇతర వృత్తిదారులకు పని కల్పించి వలసలు తగ్గించడానికి తోడ్పడిన 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం రద్దుచేసి దాని స్థానంలో వికసిత్ భారత్ రామ్ జి పథకాన్ని తీసుకొచ్చిందని ఈ పథకం గతంలో కేంద్రం 90% నిధులు రాష్ట్రం 10% నిధులు విడుదల చేసేదిగా ఉండేదని ప్రస్తుత పథకం కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం గా ఉండడం వల్ల ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందని వారు అన్నారు. పనులు తగ్గి వలసలు పెరుగుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు గత చట్టంలోని సారాన్ని మొత్తం తీసేసి సారం లేని చట్టాన్ని తీసుకొచ్చిందని వారు విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వికసిత్ భారత్ రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి పునరుద్ధరించాలని ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు రోజు 600 వేతనం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికసిత్ భారత్ జి రాంజీ పథకానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 12వ తేదీన జరుగు దేశవ్యాపిత సమ్మె గ్రామీణ బందులో ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

ఫిబ్రవరి 2 పల్లె వెలుగు



ఐసిడిఎస్ గణపవరం సెక్టార్ ఆధ్వర్యాన సోమవారం స్థానిక జూనియర్ కాలేజీ విద్యార్థులకు కెరీర్ గైడెన్సుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి జి.బాలయ్య మాట్లాడుతూ విద్యార్థులు వృత్తి విద్యాకోర్సుల నేషనల్ డిఫెన్స్ అకాడమీ గురించి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ సమావేశంలో గణపవరం సెక్టార్ సూపర్వైజర్ జిజిబి.విజయలక్ష్మి, పిప్పర సెక్టార్ సూపర్ వైజర్ జి.చంద్రావతి పాల్గొన్నారు.

# ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి





-గుడిసెకు తాళాలు వేసి జీవనాధారాన్ని దూరం చేసిన

-వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలి

-బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ ని ఆశ్రయించిన ఎమ్మిగనూరు బాధితురాలు ముక్కరమ్మ

-పట్టా, రెవెన్యూ రికార్డులు, జూనైన్ సర్టిఫికేట్ ఉన్నా దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని ఆవేదన

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 2
ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన నిరుపేద కూలీ మహిళ శ్రీమతి ముక్కరమ్మ, భర్త దివంగత రంగన్న (కీ.శే.), ప్రభుత్వం తనకు చట్టబద్ధంగా కేటాయించిన రెండు సెంట్ల నివాస స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి, అందులో తాను అప్పులు చేసి వేసుకున్న గుడిసెను కూడా తనకు దక్కకుండా చేసి జీవనాధారాన్ని పూర్తిగా నాశనం చేశారని ఆరోపిస్తూ న్యాయం కోరుతూ బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ ని కలిసి వినతిపూర్వకంగా వేడుకున్నారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, తాను ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన కూలీ కార్మికురాలినని, రెక్కాడితే తప్ప డొక్కాడని స్థితిలో కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నానని తెలిపారు. తనకు ఒక్క కుమారుడు, ఐదుగురు కుమార్తెలు ఉండగా, కుమారుడు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో కుటుంబ బాధ్యత మొత్తం తనపై పడిందని, ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నలిగిపోయిన స్థితిలో ఉన్నానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బిఅప్పటి ప్రభుత్వం తన దయనీయ పరిస్థితిని పరిశీలించి, ఎమ్మిగనూరు పట్టణంలోని న్యూ ఎస్సీ కాలనీ పరిధిలోని సర్వే నంబర్ 99/దీ2, ప్లాట్ నంబర్ 404లో మొత్తం 2.00 సెంట్ల స్థలాన్ని 481/98 ప్రకారం 26-01-2005న చట్టబద్ధంగా కేటాయించిందని ఆమె తెలిపారు. ఈ స్థలం పూర్తిగా ప్రభుత్వ మంజూరుతో తనకు అప్పగించబడిందని, అందుకు సంబంధించిన పట్టా పత్రాలు, రెవెన్యూ రికార్డులు, అధికారిక ఎండార్స్మెంట్లు తన వద్ద చెల్లుబాటు అవుతున్నాయని స్పష్టం చేశారు. తనకు కేటాయించిన స్థలం యొక్క దిక్కులుఈ విధంగా ఉన్నాయని బాధితురాలు వివరించారు. ఉత్తరం: ప్లాట్ నంబర్ 403 తూర్పు: రోడ్డు దక్షిణం: ప్లాట్ నంబర్ 405 పడమట: ప్లాట్ నంబర్ 385 ఈ నాలుగు హద్దుల మధ్యనున్న ప్లాట్ నంబర్ 404 పూర్తిగా తనకే ప్రభుత్వం కేటాయించిన స్థలమని, ఎటువంటి వివాదానికి ఆస్కారం లేకుండా రికార్డుల్లో స్పష్టంగా నమోదై ఉందని తెలిపారు. అయితే, తనకు ఎలాంటి హక్కు లేని జ్యోతి శాంతిరాజు అనే మహిళ, తమ సమీప బంధువులైన కదిరికోట సునిల్ కదిరికోట పీతాంబరమప్ప మరియు కానిస్టేబుల్ కదిరికోట వినోద్ కదిరికోట పీతాంబరమప్ప వారి పరిచయ వర్గాల అండదండలతో తనపై అక్రమంగా దౌర్జన్యాలకు పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించారు. తన ఇంట్లోని సామగ్రిని బలవంతంగా బయటకు పారవేసి, తాను నివసిస్తున్న గుడిసెకు తాళాలు వేసి లోపలికి రాకుండా చేశారని తెలిపారు. బాధితురాలు తెలిపిన ప్రకారం, జ్యోతికి ఇప్పటికే అదే కాలనీలో ప్రభుత్వం మరో ప్లాట్ కేటాయించి, ఆమె అక్కడ ఇల్లు కూడా నిర్మించుకొని ఇంటి నంబర్ 9-2325/10/4, 3వ లైన్, న్యూ ఎస్సీ కాలనీలో నివసిస్తున్నప్పటికీ, మరొక నిరుపేద మహిళ స్థలాన్ని కూడా ఆక్రమించాలనే ఉద్దేశంతో ఈ అక్రమ చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ అక్రమ కబ్జా వ్యవహారంపై తాను ఎమ్మిగనూరు పోలీస్ స్టేషన్లో, ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయంలో పలు మార్లు ఫిర్యాదులు చేసినట్లు ముక్కరమ్మ తెలిపారు. బిదీనిపై స్పందించిన తహసీల్దార్ గారు 5719/2020 (తేదీ: 31-03-2021, 26-10-2021, 14-06-2025) ఉత్తర్వుల ద్వారా ఈ స్థలం ముక్కరమ్మదేనని స్పష్టంగా పేర్కొంటూ, పోలీస్ శాఖకు సమాచారం అందజేశారని తెలిపారు. అంతేకాకుండా, తనకు జూనైన్ సర్టిఫికేట్ కూడా జారీ చేశారని వివరించారు. అయినప్పటికీ, అధికారిక ఉత్తర్వులు, రెవెన్యూ ఎండార్స్మెంట్లు ఉన్నా నేటికీ తనకు న్యాయం జరగలేదని, అక్రమ కబ్జాదారుల బెదిరింపుల వల్ల తాను ఆ స్థలానికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని ఆమె వాపోయారు. ఈ నేపథ్యంలో చివరి ఆశగా బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ ని కలిసి, "ప్రభుత్వం కేటాయించిన నా స్థలాన్ని, అందులో నేను అప్పులు చేసి వేసుకున్న గుడిసెను నాకు తిరిగి ఇప్పించి, నాకు భద్రత కల్పించి, జీవనం సాగించే అవకాశం ఇవ్వాలని" ఆమె వేడుకున్నారని తెలిపారు. బాధితురాలి వేదనను శ్రద్ధగా విన్న శ్రీ బుట్టా శివ నీలకంఠ ఆమె సమర్పించిన పట్టా పత్రాలు, రెవెన్యూ రికార్డులు, ఎండార్స్మెంట్లను న్యాయ నిపుణులతో క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరంగా చేయవలసిన ప్రతి అంశంలో బుట్టా ఫౌండేషన్ ఆమెకు అండగా నిలుస్తుందని, న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన నివాస స్థలాల విషయంలో అక్రమ కబ్జాలు, దౌర్జన్యాలు సహించబోవని, సామాజిక బాధ్యతతో ఇటువంటి బాధితుల పక్షాన నిలవాల్సిన అవసరం ఉందని బుట్టా ఫౌండేషన్ ఈ సందర్భంగా అభిప్రాయపడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మునిసిపల్ వైస్ చైర్మన్ డి నజీర్ అహమ్మద్ , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప , చేనేత జిల్లా అధ్యక్షులు ఎంకె శివ ప్రసాద్ , నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మీసాలబండ నీలకంఠ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడికల్ అల్తాఫ్ , పట్టణ కార్యదర్శి గురువ మాభాష , ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మాపురం బోయ బజారి పట్టణ బిసి సెల్ కార్యదర్శి మంజునాథ్ , గోనెగండ్ల మండల గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గంజహళ్లి ముల్ల రఫీక్ , కోటేకల్ గడ్డం నరసన్న , గడ్డం పాపన్న ,గడ్డం రాఘవేంద్ర , గడ్డం వీరేష్ , మసుమాన్ దొడ్డి శ్రీనివాసులు , తిరుపతయ్య , బనవాసి ఫారం రాజ్ కుమార్ , సొగనూరు ప్రతాప్ గౌడ్ దైవందీన్నే నాగరాజు గారు, తదితరులు ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మరోసారి తీవ్ర అన్యాయం

-భట్టి విక్రమార్క, ఉప ముఖ్యమంత్రి

-రూ.53.47 లక్షల కోట్ల బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు శూన్యం

-ఫార్మా, ఎలక్ట్రానిక్స్, టూరిజం వంటి కీలక రంగాల్లోనూ మొండిచెయ్యి

-రాష్ట్ర విజ్ఞప్తులను కేంద్రం పట్టించుకోలేదని భట్టి విక్రమార్క ఆవేదన

-నిధుల కోసం ఎంపీలంతా ఏకతాటిపైకి రావాలని పిలుపు

హైదరాబాద్ సెక్రటేరియట్ ఫిబ్రవరి 2 పల్లె వెలుగు
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు మరోసారి తీవ్ర అన్యాయం జరిగిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఆదివారం నాడు పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన రూ.53.47 లక్షల కోట్ల భారీ బడ్జెట్లో రాష్ట్రానికి ఆశించిన కేటాయింపులు ఏవీ దక్కలేదని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు పలుమార్లు ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రిని కలిసి రాష్ట్ర ప్రయోజనాల కోసం విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని భట్టి మీడియాకు తెలిపారు. మూసీ నది ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్ నగర అభివృద్ధి, మెట్రో రైల్ విస్తరణ వంటి కీలక ప్రాజెక్టులకు నిధులు వస్తాయని ఆశించామని, కానీ కేంద్రం మొండిచెయ్యి చూపిందని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ ఫార్మా హబ్గా గుర్తింపు పొందిందని, కరోనా సమయంలో భారత్ బయోటెక్ ప్రపంచానికే వ్యాక్సిన్లు అందించిందని గుర్తుచేశారు. అయినా ఫార్మా హబ్ కార్యక్రమాల్లో తెలంగాణకు చోటు దక్కకపోవడం దారుణమన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగానికి బడ్జెట్లో రూ.40,000 కోట్లు కేటాయించినా, ఇప్పటికే అభివృద్ధి చెందిన హైదరాబాద్కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఆడియో-వీడియో, గేమింగ్, కామిక్స్కు కేంద్రమైన హైదరాబాద్ను కాదని, 'ఆరెంజ్ ఎకానమీ' కార్యకలాపాలను ముంబైకి తరలించడం అన్యాయమని అన్నారు. అంతేకాకుండా, టూరిజం, మెడికల్ హబ్, రేర్ ఎర్త్ మినరల్స్ వంటి రంగాల్లోనూ తెలంగాణను విస్మరించారని ఆరోపించారు. సెమీకండక్టర్ యూనిట్ కోసం సీఎం



రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధానిని కోరినా, ఆ ప్రాజెక్టులను ఇతర రాష్ట్రాలకు కేటాయించి తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిందని భట్టి విమర్శించారు. తమకు 4 శాతం ఆర్థిక లోటుకు కోరితే నిరాకరించిన కేంద్రం, తనకు తానుగా 4.3 శాతం ఆర్థిక లోటు నిర్దేశించుకుందని దుయ్యబట్టారు. "తెలంగాణ ఈ దేశంలో అంతర్భాగం కాదా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ఎంపీలందరూ పార్టీలకు అతీతంగా ఏకమై, నిధుల కేటాయింపు కోసం ప్రధాని, ఆర్థిక మంత్రిపై ఒత్తిడి తేవాలని భట్టి విజ్ఞప్తి చేశారు.

## ఐదేళ్లలో అంతా ఎలక్ట్రిక్ బస్సులే

అమరావతి బ్యూరో పల్లె వెలుగు
ఎపిఎస్ఆర్టిసిలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టే దిశగా సమగ్ర ప్రణాళిక అమలు చేయనున్నట్లు ఆర్టిసి ఎమ్డి ఎమ్టి కృష్ణబాబు తెలిపారు. ఈ బస్సుల సజావు నిర్వహణకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్లు, విద్యుత్ సరఫరా వనరులు, మౌలిక వసతులన్నింటినీ సమన్వయంతో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆర్టిసి ఇన్ఛార్జి ఎమ్డిగా కృష్ణబాబు విజయవాడలోని ఆర్టిసి హౌస్లో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం పిఎంఇ-బస్సు పథకం ద్వారా 1050 మరో 1,450 రానున్న రోజుల్లో ప్రవేశపెట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.

## దూరదృష్టితో ఆలోచించండి

-పాకిస్తాన్ క్రికెట్బోర్డును కోరిన ఐసిసి

-భారీగా నష్టపోతారని హెచ్చరిక

ఐసిసి టి20 ప్రపంచకప్లో పాకిస్తాన్ జట్టు ప్రాతినిధ్యం వహించినా.. భారత్తో మ్యాచ్ను బారుకాట్ చేయాలని పాకిస్తాన్ ప్రభుత్వం ఆదేశించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.ఈ వ్యవహారంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) వేచిచూసే ధోరణిలో ఉన్నా.. దీర్ఘకాలికకోరింది. ఈ క్రమంలోనే . భారత్తో మ్యాచ్ను బారుకాట్ చేయడం వల్ల పాకిస్తాన్ క్రికెట్ బోర్డు కూడా భారీగా నష్టపోయే ప్రమాదముందని, ఇది భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారి తీయవచ్చని పేర్కొంది.

# అన్ని వివక్షలనూ తొలగించేలా వుండాలి-యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్




ఉన్నత విద్యా సంస్థల్లో వివక్షను అరికట్టేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ (యు.జి.సి) జనవరి 13న 'ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహక నియమావళి-20262 (హెచ్.ఇ.ఐ.ఎస్) మార్గదర్శకాలు విడుదల చేసింది. దీని ప్రధాన ఉద్దేశం మతం, జాతి, లింగం, జన్మస్థలం, వైకల్యం ఆధారంగా వివక్ష లేకుండా చూడటం. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక బలహీన వర్గాల పట్ల వివక్షను, కుల ఆధారిత వివక్షను నిలువరించడం దీని లక్ష్యం. వివక్షకు వ్యతిరేకంగా సుదీర్ఘ కాలం జరిగిన పోరాటాలవల్ల ఈ మార్గదర్శకాలు వెలువడ్డాయి. అంతేగాని, ఇవేవీ బహుమతిగా వచ్చి పడినవి కాదు. ఈ మార్గదర్శకాలు పెద్ద చర్చకే దారితీశాయి. ఉన్నత వర్గాలవారు తీవ్రంగా నష్టపోతారని కొందరుడ'ఇప్పటికే 2012 మార్గదర్శకాల ద్వారా ఎస్సి, ఎస్టి సెల్స్ ఉన్నాయి. మరి ఈ నూతన నిబంధనలు ఎందుకని?' మరికొందరు వాదిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ సిటీ మేజిస్ట్రేట్ అధికారి అలంకార్ అగ్నిహోత్రి ఏకంగా తన పదవికే రాజీనామా చేశారు. పలు సవరణలు చేయాలని కొందరు కోరుతున్నారు. అసలు ఈ మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయి? నిజంగా వీటి ద్వారా విద్యాసంస్థల్లో వివక్షను పోగొట్టగలమా? వీటి అమలు ఎలా ఉండబోతోంది? మరోవైపు సుప్రీంకోర్టులో ప్రజావ్యాజ్యం దాఖలైంది. వాదనలు విన్న కోర్టు స్టే విధించింది. దీనితో నూతన మార్గదర్శకాలలో ఎటువంటి మార్పులు జరుగుతాయనేది పెద్ద ప్రశ్నగానే మారింది. నూతన నిబంధనల నేపథ్యం దేశంలో వివక్ష ఈ నాటిది కాదు. కులం పేరుతో, జాతి పేరుతో, లింగం పేరుతో వందల ఏళ్ళగా వివక్ష కొనసాగుతున్నది. వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే నమ్మగలమా? కానీ ఇది అక్షర సత్యం. పుట్టుకనే ఒక "ఘోర ప్రమాదం"గా అభివర్ణించి వారిని ఆత్మహత్య చేసుకునే విధంగా పురికొల్పుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో రోహిత్ వేములపై ఇటువంటి దారుణమే జరిగింది. ముంబై లోని బివైఎల్ నాయర్ హాస్పిటల్‌లో పి.జి వైద్య విద్యార్థిని పాయల్ తాడ్వి గిరిజన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అవడంతో తోటి డాక్టర్ల వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. దర్శన్ సోలంకి కూడా బలవన్మరణానికి పాల్పడ్డారు. సోలంకి 2023 ఐఐటి బాంబేలో మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థి. తన కులం తెలిసిన తర్వాత తోటి విద్యార్థుల ప్రవర్తనలో మార్పు వచ్చిందని, వివక్ష ఎదురవుతోందని కుటుంబ సభ్యులతో వాపోయిన కొద్దిరోజులకే ఆత్మహత్య చేసుకున్నారనే అంశాలకు కోర్టు విస్తుపోయింది. నూతన ఆలోచనలకు కేంద్రాలుగా ఉండాల్సిన విద్యాసంస్థలు కుల వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం చేదు నిజం. ఇలాంటి కేసులపై కోర్టులు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా యుజిసి మార్గదర్శకాలు తయారు చేసింది. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2014 నుండి 2021 మధ్య కాలంలో ఐఐటిలు, ఐఐఎంలు వంటి ఉన్నత విద్యాసంస్థల్లో 122 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, వారిలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి సామాజిక వర్గాలకు చెందినవారే ఉన్నారు. యుజిసి గణాంకాల ప్రకారం ఈ దశాబ్ద కాలంలో కుల వివక్ష ఫిర్యాదులు 118 శాతం పెరిగాయి. విద్యార్థుల నమోదులో 14 శాతం ఎస్సి వర్గాల విద్యార్థులు ఉంటే, అధ్యాపక వృత్తి వచ్చేసరికి కేవలం 6 శాతానికి పడిపోతోందని అఖిల భారత ఉన్నత విద్యా సర్వే-2025 (ఎ.ఐ.ఎస్.హెచ్.ఇ) గణాంకాలు చెబుతున్నాయి. 2012 మార్గదర్శకాల ప్రకారం ఇప్పటికే అనేక కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సి, ఎస్టి సెల్స్, యాంటీ ర్యాగింగ్ కమిటీలు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలు, గ్రీవెన్స్ పోర్టళ్లు ఉన్నాయి. అయినప్పటికీ ఇన్ని వందల మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారంటే వాటి అమలు అసంబద్ధంగా ఉండమే ఇందుకు ప్రధాన కారణం. నూతన మార్పులు ఏమిటి? యూనివర్సిటీలు, కాలేజీల్లో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అండగా ఉండటమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని ఇప్పటికే యుజిసి స్పష్టం చేసింది. అయితే దీని ప్రకారం దేశంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో 'ఈక్వల్ ఆపర్చునిటీ సెంటర్' (ఇ.ఒ.సి) ఏర్పాటు చేయడం తప్పనిసరి. వివక్షపై ఫిర్యాదులకు 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి. విచారణ గడువు లోపల ముగించాలి. దోషులుగా తేలితే శిక్షలు కఠినంగా అమలు చేయాలి. అవసరమైతే సంస్థలకు గుర్తింపు రద్దు చేయాలి. లేదా నిధులను ఆపేయాలి. దీనిలో ముఖ్యమైనది ఈ సెంటర్లలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మహిళలు, వికలాంగులకు ప్రాతినిధ్యం ఉంటుంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి 2012 నాటి నిబంధనల మాదిరిగా కాకుండాడనూతన నిబంధనలను ప్రజాస్వామ్యబద్ధంగా అమలు చేయాలి. ఐఐటి, ఐఐఎం, ఎయిమ్స్ లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో అమలు జరిగేలా అవసరమైన మార్పులు చేయాలి. ఈక్విటీ ఆపర్చునిటీ సెల్స్ విభాగాలు వర్శిటీల వైస్ ఛాన్సలర్ల అధీనంలో కాకుండాడనిష్పాక్షిక ప్రతినిధులతో ఉండాల్సిన అవసరం ఉంది. విశ్వవిద్యాలయ పరిపాలనతో సంబంధం లేని ఎస్సి, ఎస్టి, ఓబిసి ప్రతినిధులు మెజారిటీగా ఉండే ఒక స్వతంత్ర చట్టబద్ధమైన కమిటీ ఉండాలి. విద్యార్థి ప్రతినిధులను 'మెరిట్' ఆధారంగా నామినేట్ చేయకుండా ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలి. దోషుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. దేశ్‌పాండే కమిటీ సిఫార్సు చేసినట్లుగా ఆరోపణను నిరూపించాల్సిన బాధ్యతను సంస్థలపైనే ఉంచాలి. యుజిసి సలహా కమిటీకి మించి స్వయంగా విచారణ చేపట్టే అధికారాలు సుమోటో కలిగిన జాతీయ పర్యవేక్షణ కమిషన్ ఉండాల్సిన అవసరం ఉంది. చట్టబద్ధత అవసరం. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళు గడుస్తున్నా కులం పేరుతో వివక్ష కొనసాగుతుండం దారుణం. సంఘ్ పరివార్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మనువాద సిద్ధాంతాలను రుద్దుతూ సమాజాన్ని కులాల వారీగా విభజిస్తోంది. అంతటి వివక్షను రూపుమాపేందుకు మొదటి అడుగు వేస్తూనే దుర్వినియోగం అవుతాయనే సాకు చెప్పి మార్గదర్శకాలు రద్దు చేయాలని అనేక ఆందోళనలు చేయడం సిగ్గుచేటు. దీనికి స్వయంగా బిజెపి నాయకులు నిరసనకారులకు మద్దతు తెలియజేయడం వారి అసలు ఉద్దేశాన్ని తెలుపుతున్నది. ఇటువంటి రాజకీయాలను ఓడించి రాజ్యాంగ విలువలను కాపాడాలి. ప్రతి విద్యా సంస్థలో ఈ నిబంధనల అమలును నిరంతరం పర్యవేక్షించాలి. సమానత్వం అనేది కేవలం మార్గదర్శకాలకే పరిమితం కాకుండా ఒక గ్యారెంటీ హక్కుగా ఉండే చట్టబద్ధత ఉండాలి.

# రూ.2,200 కోట్ల నష్టం-భారత్, పాక్ మ్యాచ్ రద్దు భారం

**ఫిబ్రవరి 02 (పల్లె వెలుగు):**



త్వరలో ప్రారంభం కావాల్సి ఉన్న టీ20 ప్రపంచకప్‌లో భారత్‌తో మ్యాచ్‌ను ఆడబోమని చెప్పిన పాకిస్థాన్ నిర్ణయం ఆర్థికంగా తీవ్ర ప్రభావం చూపనుంది. దాయాదుల పోరు రైద్దైతే సుమారు 250 మిలియన్ల యూఎస్ డాలర్లు (రూ. 2,200 కోట్లు) నష్టం వాటిల్లుతుందని క్రికెట్, వాణిజ్య వర్గాల విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రూ. 2,200 కోట్ల నష్టం.. భారత్, పాక్ మ్యాచ్ రద్దు భారం. పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం. అయినా తామేం చేయలేమంటున్న పీసీబీ ఐసీసీ నిర్ణయంపై ఉత్కంఠ. ఢిల్లీ : త్వరలో ప్రారంభం కావాల్సి ఉన్న టీ20 ప్రపంచకప్‌లో భారత్‌తో మ్యాచ్‌ను ఆడబోమని చెప్పిన పాకిస్థాన్ నిర్ణయం ఆర్థికంగా తీవ్ర ప్రభావం చూపనుంది. దాయాదుల పోరు రైద్దైతే సుమారు 250 మిలియన్ల యూఎస్ డాలర్లు (రూ. 2,200 కోట్లు) నష్టం వాటిల్లుతుందని క్రికెట్, వాణిజ్య వర్గాల విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ మ్యాచ్‌కు ఉండే క్రేజ్, హైప్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పన్లేదు. ఐసీసీ నిర్వహించే ప్రధాన టోర్నీల్లో ఈ రెండు జట్లు ఆడే మ్యాచ్‌లకే సుమారు సగానికి ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశమున్న తరుణంలో పాక్ తీసుకున్న నిర్ణయం ఐసీసీని సందిగ్ధంలో పడేసింది. ప్రధానంగా బ్రాడ్‌కాస్టర్లు, స్పాన్సర్‌షిప్, ప్రకటనలు, టికెట్ల రూపంలో ఆదాయం రానుండగా మ్యాచ్ రద్దుతో అవన్నీ కోల్పోవాల్సి వస్తుంది. బ్రాడ్‌కాస్టర్లకు దెబ్బ. ప్రపంచకప్‌లో సగటున ఒక మ్యాచ్ విలువ రూ. 138 కోట్లుగా అంచనా వేస్తుండగా చిరకాల ప్రత్యర్థుల పోరుకు వచ్చేసరికి అది రూ. 300 కోట్ల పైమాటే. దాయాదుల పోరు అంటేనే పది సెకన్ల యాడ్‌కు రూ. 30 లక్షల నుంచి రూ. 45 లక్షల వరకు ఉంటుందని ఒక అంచనా. భారత్, పాక్ ఆడకుంటే బ్రాడ్‌కాస్టర్లు (స్టార్, జియో హాట్‌స్టార్) ఈ ఆదాయాన్ని పూర్తిగా కోల్పోతారు. దీని ప్రభావం ఇతర మ్యాచ్‌లపైనా పడే అవకాశం లేకపోలేదు. తద్వారా వారికి సుమారు రూ. 400 కోట్ల నష్టాలు వాటిల్లే అవకాశమున్నట్టు అంచనాలు వెలువడుతున్నాయి. పాకిస్థాన్ నుంచి ప్రకటన వెలువడిన వెంటనే జియో.. ఈ విషయంలో తమకు వాటిల్లబోయే నష్టాలపై ఇప్పటికే ఐసీసీ తలుపు తట్టినట్టు సమాచారం. ఆదాయంలో కోత? టోర్నీ నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిన నేపథ్యంలో ఆ నష్టాన్ని (సుమారు రూ. 400 కోట్లు) ఐసీసీ భరించాల్సి ఉంటుంది. ఒకవేళ ఐసీసీ ఆ నష్టాన్ని భరించినా సభ్యదేశాలకు పంచే ఆదాయంలో గణనీయంగా కోత పెడుతుంది. అయితే ఇప్పటికే ఆర్థికంగా బలంగా ఉన్న బీసీసీఐ, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు, ఆస్ట్రేలియా వంటి బోర్డులకు ఇదేం పెద్ద సమస్య కాకపోయినా చిన్నదేశాలకు మాత్రం ఇది భారీ నష్టమే కానుంది. పాక్‌కే ఎక్కువ నష్టం! పాక్ తీరుతో ఐసీసీ, ఇతర సభ్య దేశాల కంటే ఆ దేశానికే ఎక్కువ నష్టం వాటిల్లనుంది. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ఆ జట్టు ఆటగాళ్ల జీతాలు, వేతనాల్లో భారీగా కోత పెట్టింది. గడిచిన నాలుగైదు ఏండ్లలోనే విదేశీ జట్లు ఆ దేశంలో పర్యటిస్తున్నాయి. ఈ మ్యాచ్ రైద్దైతే (?) భారత్, పాక్‌కు తలా రూ. 200 కోట్ల నష్టం ఉండనుంది. బీసీసీఐకి ఇది పెద్ద సమస్యే కాదు. కానీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కు మాత్రం ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది భారీ ఎదురుదెబ్బే. ఒకవేళ పీసీబీ గనుక ఇదే విధానాన్ని (భారత్‌తో మ్యాచ్ బహిష్కరణ) కొనసాగిస్తే ఐసీసీ నుంచి కఠిన ఆంక్షలు ఎదురుకోక తప్పదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఆ జట్టును టోర్నీ నుంచి పూర్తిగా బహిష్కరించడం, ఐసీసీ వార్షికాదాయంలో కోత పెట్టడం, జియో-స్టార్‌కు పూర్తి నష్టపరిహారం అందించాలని పీసీబీపై ఐసీసీ ఒత్తిడి తెచ్చే అవకాశంతో పాటు ద్వైపాక్షిక సిరీస్‌లు, డబ్ల్యూటీసీ పాయింట్ల విషయంలోనూ పాక్‌పై కఠిన ఆంక్షలు విధించే ప్రమాదం లేకపోలేదు. అదీగాక ఆ దేశంలో జరిగే పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో విదేశీ ఆటగాళ్లపై నిషేధం విధించవచ్చు. మేం ఏమీ చేయలేం.. పాకిస్థాన్ ప్రభుత్వ నిర్ణయంపై తామేమీ చేయలేమని పీసీబీతో పాటు పాక్ జట్టు సారథి సల్మాన్ అలీ అఘా నిస్సహాయత వ్యక్తం చేశాడు. కొలంబో బయల్దేరడానికంటే ముందు కరాచీలో తమను కలిసిన విలేకరులతో అతడు మాట్లాడుతూ.. 'మేం బోర్డుతో కాంట్రాక్టు కుదుర్చుకున్న ఆటగాళ్లం మాత్రమే. మా ప్రభుత్వం, బోర్డు ఏ నిర్ణయం తీసుకుంటే మేం దానికి కట్టుబడి ఉంటాం' అని అన్నాడు. ఈ విషయంలో పీసీబీ కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని అనుసరిస్తామని బోర్డు ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ ఆదాయాన్ని పూర్తిగా కోల్పోతారు. దీని ప్రభావం ఇతర మ్యాచ్‌లపైనా పడే అవకాశం లేకపోలేదు. తద్వారా వారికి సుమారు రూ. 400 కోట్ల నష్టాలు వాటిల్లే అవకాశమున్నట్టు అంచనాలు వెలువడుతున్నాయి. పాకిస్థాన్ నుంచి ప్రకటన వెలువడిన వెంటనే జియో.. ఈ విషయంలో తమకు వాటిల్లబోయే నష్టాలపై ఇప్పటికే ఐసీసీ తలుపు తట్టినట్టు సమాచారం. ఆదాయంలో కోత? టోర్నీ నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిన నేపథ్యంలో ఆ నష్టాన్ని (సుమారు రూ. 400 కోట్లు) ఐసీసీ భరించాల్సి ఉంటుంది. ఒకవేళ ఐసీసీ ఆ నష్టాన్ని భరించినా సభ్యదేశాలకు పంచే ఆదాయంలో గణనీయంగా కోత పెడుతుంది. అయితే ఇప్పటికే ఆర్థికంగా బలంగా ఉన్న బీసీసీఐ, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు, ఆస్ట్రేలియా వంటి బోర్డులకు ఇదేం పెద్ద సమస్య కాకపోయినా చిన్నదేశాలకు మాత్రం ఇది భారీ నష్టమే కానుంది.

# కార్మిక, కర్షక దేశ వ్యాప్త సమ్మెను కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలి



**కేసముద్రం, ఫిబ్రవరి 02 (పల్లె వెలుగు):**
కేసముద్రం మండలం కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజా సంఘాల జనరల్ బాడీ సమావేశం తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు నీరుటి జలందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోడిశాల వెంకన్న మాట్లాడుతూ 2026 ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక, కర్షక, గ్రామీణ సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకు వచ్చిన చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుడికి పనికి తగిన వేతనం అడిగే హక్కు లేకుండా నూతన కార్మిక చట్టాలను తీసుకు వచ్చి కార్మిక హక్కులను కాలరాసే విధంగా చట్టాలను కఠినంగా అమలు చేయాలని చూస్తున్నారని, వెంటనే ఈ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల నాయకులు బండి దుర్గా ప్రసాద్, సింగిరెడ్డి కరుణాకర్, సోమారపు ఎల్లయ్య, షేక్ రజాక్ మియా, సారయ్య, తులసిమొగ్గ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ మండల స్థాయి పోటీలను ప్రారంభం




**కేసముద్రం, ఫిబ్రవరి 02 (పల్లె వెలుగు):**
సీఎం కప్ మండల స్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభ చూపి నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని కేసముద్రం తహశీల్దార్ జి.వివేక్ క్రీడాకారులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని సెయింట్ జోన్స్ హైస్కూల్ క్రీడామైదానంలో సీఎం కప్ క్రీడలను తహశీల్దార్ జి.వివేక్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం కబడ్డీ, ఖో ఖో, అథ్లెటిక్స్, వాలీబాల్ తదితర క్రీడలలో పోటీలు నిర్వహించారు. క్లస్టర్ లెవెల్లో ఎంపికైన క్రీడాకారులు మండల స్థాయిలో 150 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు లాల్ బహుదూర్, ఎస్ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్ సీనియర్ ఉపాధ్యాయులు డాక్టర్ కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, దామల్ల విజయ చందర్, కే.పద్మ, స్రవంతి, విజయనిర్మల, తారక, వీరన్న, వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యత్వ సేకరణ



**కేసముద్రం, ఫిబ్రవరి 02 (పల్లె వెలుగు):**
తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం జడ్.పి ఉన్నత పాఠశాలలో సభ్యత్వ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవిచంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని, రిటైర్డ్ అయిన సిపిఎస్ ఉద్యోగుల పెన్షన్ ఆసరా పెన్షన్ల కంటే తక్కువగా వస్తుందని, ప్రభుత్వం ఉద్యోగులు జమ చేసిన సొమ్మును స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టడం వలన స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గులకు అనుగుణంగా సిపిఎస్ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, కావున రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ ప్రవేశపెట్టి సిపిఎస్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈ.భాస్కర్, జిల్లా బాధ్యులు వై.అశోక్, జి,యాదగిరి, బి.రాములు, రఫీ పాషా, రఘు, ప్రసాద్, రత్న కుమారి, పద్మ, వెంకటేశ్వర్లు, మోహనకృష్ణ, కృష్ణ, భాస్కర్ రావు, శ్రీలత స్వప్న, దీపిక తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక చేయూత

**వెల్దండ ఫిబ్రవరి 02 ప్రతినిధి / రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):**



వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన సూగూరి రాములమ్మ సోమవారం ఉదయం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోతేపల్లి సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి తగుళ్ళ కొండల్ యాదవ్ పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా సర్పంచ్ రూ. 5 వేలు, గ్రామ సీనియర్ నాయకురాలు ఎడ్మ శాంతమ్మ వెంకట్ రెడ్డి రూ. 3 వేలు, పోతేపల్లి గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి తగుళ్ల అంజి మాస్టర్ ఆర్థిక సాయం రూ. 3 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మార్కండేయుడు, వావిళ్ళ కొండలు యాదవ్, అశోక్ కుమార్, ఉడుత శివ, డీలర్ వెంకటయ్య, వావిళ్ల యాదగిరి, బాలు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం అధ్యక్షుడికి ఘన సన్మానం

### సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

**వెల్దండ ఫిబ్రవరి-02 ప్రతినిధి /రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):_**



మండల గిరిజన సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రత్లావత్ అజిత్ నాయక్ ను సోమవారం వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అజిత్ నాయక్ జీవితంలో మరిన్ని ఉన్నత పదవులు అనుభవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, బలగట్టు తండా సర్పంచ్ కేస్య నాయక్, ఉప సర్పంచ్ జీవుల నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యల పుల్లయ్య, చిమ్ముల తిరుపతిరెడ్డి, ఎండి రషీద్, వార్డు సభ్యులు పురుషోత్తం చారి, గోసుల కొండయ్య, ఈదులపల్లి శ్రీనివాసులు ,రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడి మాతృమూర్తికి ఘనంగా నివాళి

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2**



మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పులు వేసి నివాళ్లు అర్పించిన ములుగు జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ మరియు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ములుగు జిల్లా బండారు పల్లీ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు కేశెట్టి కుటుంబరావు మాతృ మూర్తి అనారోగ్య సమస్య తో మరణించగా ఈ రోజువారి యొక్క స్వగృహానికి వెళ్ళి చిత్ర పటానికి పూలు వేసి నివాళ్లు అర్పించిన శ్రీమతి బడే నాగజ్యోతి గారు ఈ సందర్భంగా వారి యొక్క కుటుంబానికి తన యొక్క ప్రగడ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షులు సనికొమ్ము రమేష్ రెడ్డి గారు జిల్లా నాయకులు వేములపల్లి, భిక్షపతి దొడ్డిపెల్లి రఘుపతి ,రామసహాయం శ్రీనివాస్ రెడ్డి గారు, కొగిల మహేష్,మంచర్ల నాగేశ్వరరావు అలాగే బండారుపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఫిబ్రవరి 2 పల్లె వెలుగు**

జివియంసి 13వ వార్డు పరిధి శ్రీకాంత్‌నగర్ లే-అవుట్ పక్కన బాక్స్ కల్వర్టు, గెడ్డ కాంక్రీట్ వాల్, శివాజీనగర్ గెడ్డ కాంక్రిట్ వాల్ నిర్మాణానికి సోమవారం కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావుతో కలిసి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు భూమి పూజ చేశారు. జివియంసి నిధులు రూ.2.80 కోట్లతో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్వరమే పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ శాంతిరాజు, డిఇ చంద్రమౌళి, టిడిపి వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, కూటమి నాయకులు పట్టా నూకరాజు, వడిసెల శ్రీను, గలాల రమణమూర్తి, నీలి పైడిరాజు పాల్గొన్నారు.10వ వార్డులో.. జివిఎంసి 10వ వార్డు పరిధి తోటగరువు, బిఎన్ఆర్ నగర్ కాలనీలను అనుసంధానం చేసే బ్రిడ్జి ఎక్షటన్షన్ నిర్మాణానికి వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీరాజశేఖర్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావుతో కలిసి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు భూమి పూజ చేశారు. జివిఎంసి నిధులు రూ.14.63 లక్షలతో ఈ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో డిఇ చంద్రమౌళి, ఎఇ వసంత, టిడిపి నాయకులు మద్దిల రాజేష్, గాడు అప్పలనాయుడు, ఒమ్మి అప్పలరాజు, బిఎన్ఆర్ నగర్ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా ధరావత్ శోభన్ నాయక్ పుట్టినరోజు వేడుక

**కేసముద్రం, ఫిబ్రవరి 02**



:కేసముద్రం మున్సిపాలిటి పరిధిలోని ధన్నసరి సౌలతండకు ధరావత్ శోభన్ నాయక్ పుట్టినరోజు వేడుకను సోమవారం దన్నసరి సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ యువ నాయకుడు బాదావత్ పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో వేడుకలు యువ నాయకుడు పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్, ప్రశాంత్ రెడ్డి, ధరావత్ రవీందర్, కోర్ర భరత్, సిరికొండ భాస్కర్, శ్రీకాంత్, మంకు యాకుబ్ రెడ్డిలు శోభన్ నాయక్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపి అభినందించారు.

## సేవాలాల్ మందిరానికి స్థలం కేటాయించాలని వినతి

**వెల్దండ పిబ్రవరి 02 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక ):**



వెల్దండ మండల కేంద్రంలో గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణానికి స్థలం కేటాయించాలని తహసిల్దార్ కార్తీక్ కుమార్ కు గిరిజన సంఘం నేతలు, ప్రజా ప్రతినిధులు మండల గిరిజన సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన అజిత్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని 56 గిరిజన తండాల్లో సుమారుగా 9 నుండి 11వేల జనా ఉందని ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు శంకర్ నాయక్, సర్పంచ్ రమేష్ నాయక్, కేశ్య నాయక్,ఉప సర్పంచ్ జీవుల నాయక్,రవీందర్ నాయక్, నాగులు నాయక్, నారాయణ నాయక్, గోపాల్ నాయక్, అంజి నాయక్, నర్సింగ్ నాయక్,రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో మున్సిపల్ ఎన్నికల బీఫారాల సందడి

**కల్వకుర్తి ఫిబ్రవరి 02 ప్రతినిధి/ రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):_**



కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులకు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో సోమవారం బీ ఫారాలు అందజేశారు. బి ఫారాల పంపిణీకి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి, రాష్ట్ర పొల్యూషన్ కమిటీ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్ లు అభ్యర్థులకు బీఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే బీపారాలు లభించాయని, గెలుపు గుర్రాలకి కాంగ్రెస్ పార్టీ బీఫారాలు కేటాయించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి,కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి,సీనియర్ నాయకులు జిల్లెల రాములు, మున్సిపల్ వార్డు అభ్యర్థి మబ్బు రామరాజు, హోటల్ శ్రీను, మరియు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రమశక్తి అవార్డు గ్రహీత, శానబోయిన అశోక్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2 పల్లె వెలుగు**

తెలంగాణ ప్రభుత్వ, శ్రమశక్తి అవార్డు గ్రహీత, మాజీ ఎంపీటీసీ శానబోయిన అశోక్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ములుగు మండలం ఇంచర్ల గ్రామం లో వారి స్వగృహంలో జరిగాయి. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు శానబోయిన వెంకట మల్లయ్య మాట్లాడుతూ .మీ నిరంతర కృషి, నిజాయితీ, సమాజం పట్ల మీకున్న నిబద్ధత ఎందరికో స్ఫూర్తి. ఈ ప్రత్యేక రోజు మీకు ఎన్నో ఆనందాలను, సంతృప్తిని ప్రసాదించాలని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలు, అభిమానులు, స్నేహితులు, ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి కేకుకట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ చిక్కుల రాములు, మాజీ సర్పంచ్ శానబోయిన వెంకటమల్లయ్య సీనియర్ ముదిరాజ్ రాష్ట్ర నాయకులు ,బి ఆర్ కె జిల్లా రిపోర్టర్ హరినాథ్, మత్స్యశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి, మోర రాజమౌళి, గాజ సురేష్, మత్స్యశాఖ మండల ఉపాధ్యక్షుడు గోల్కొండ సాంబయ్య, చిక్కుల దేవేందర్, బోయిని మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పై వ్యతిరేకతతో బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు





**కేసముద్రం, ఫిబ్రవరి 02 (పల్లె వెలుగు):**

రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రజాపాలనతో చేస్తున్న అరాచకాలకు, ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ప్రభుత్వ తీరుకు ప్రజలు ఎంతగానో విసిగి పోతున్నారని కేసముద్రం మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ వై.సతీష్ రెడ్డి, మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ లు అన్నారు. సోమవారం కేసముద్రం మున్సిపల్ పరిధి 15వ వార్డుకు చెందిన గిర్ని తండా గిరిజన నాయకులు బదావత్ శ్రీనుతో పాటు 150 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరారు. బిఆర్ఎస్ మండల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సతీష్ రెడ్డి, శంకర్ నాయక్ లు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు, ప్రజలు యువకులు, ఉద్యోగస్తులతో పాటు ప్రతి ఒక్క సామాజిక వర్గానికి చెందిన వారు కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మోసం చేసిందని శంకర్ నాయక్ తెలిపారు. బిఆర్ఎస్ లో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని, పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని, మున్సిపల్ ఎన్నికల్లో అందరం సమిష్టిగా కృషిచేసి కేసముద్ర మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగిరేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, సీనియర్ నాయకులు రావుల రవిచంద్ర రెడ్డి, మఠ్రి రంగారావు, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్, గుంజపడుగు కొమ్మాలు, మోడెం రవీందర్ గౌడ్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, సర్పంచులు ఏర్పుల కుమారస్వామి, వాంకుడోత్ రవి నాయక్, బిఆర్ఎస్ నాయకులు ఆగే వెంకన్న, గుణగంటి అశోక్, రుద్ర శ్రీకాంత్, సంజీవ, మేకల సురేష్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

### -రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు కేసముద్రంలో విజయవంతం

**కేసముద్రం, ఫిబ్రవరి 02**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని తెలంగాణ రాష్ట్ర 7బ్లాక్ ఖోఖో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జల్లంపల్లి రామస్వామి పిలుపునిచ్చారు. కేసముద్రం మండల కేంద్రంలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర 7బ్లాక్ ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని 20 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. 17 సంవత్సరాల బాలుర విభాగంలో మొదటి బహుమతి మెదక్, రెండవ బహుమతి నిర్మల్, మూడవ బహుమతి హైదరాబాద్ జట్లు గెలుచుకున్నాయి. 14 సంవత్సరాల బాలుర విభాగంలో నిజామాబాద్ మొదటి స్థానంలో నిలవగా, భద్రాద్రి కొత్తగూడెం రెండవ, మెదక్ మూడవ స్థానాలను సాధించాయి. 17 సంవత్సరాల బాలికల విభాగంలో నిజామాబాద్ జట్టు విజేతగా నిలవగా, హైదరాబాద్ రెండవ, నల్గొండ మూడవ స్థానాలను పొందాయి. 14 సంవత్సరాల బాలికల విభాగంలో మొదటి బహుమతి నిజామాబాద్, రెండవ బహుమతి నిర్మల్, మూడవ బహుమతి నిజామాబాద్ జట్లు గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్ సంజీవ్, సభ్యులు ప్రదీప్, రమేష్ కుమార్, నాగ శివాజీ, జల్లంపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com